

మామిడి సాగులో ఆధునికత

- కాయలకు కవర్లతో నాణ్యమైన దిగుబడి
- మార్కెట్‌లో అధిక ధర లభించే అవకాశం
- కొద్దిపాటి ఖర్చుతో బహుళ ప్రయోజనాలు
- కవర్ల వ్యయంలో సగం రాయితీ ఇస్తున్న ఉద్యాన శాఖ

- 8లో



పంటలకు సంజీవని

పొలాల్లో నీటి కుంటల తీతతో సాగునీటికి భరోసా

- ఉపాధి హామీ పథకం కింద తవ్వకం
- జిల్లాకు 7,200 పంట కుంటలు మంజూరు
- ఇప్పటికే సగానికిపైగా తవ్వకం పూర్తి
- పంటలకు అందుబాటులో నీరు
- భూగర్భ జలాలు వృద్ధి



బుచ్చెయ్యపేట మండలం కొండెంపూడిలో పూర్తయిన పంట కుంట తవ్వకం

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)

సాగునీటి వనరులు లేని ప్రాంతాల్లో వర్షం నీటిని ఒడిసిపట్టుకుని, పంట పొలాలకు మళ్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఉపాధి హామీ పథకం కింద 'పంట సంజీవని' పేరుతో నీటి కుంటలు తవ్విస్తున్నది. వీటి వల్ల పంటలకు ఎప్పటికప్పుడు నీరు అందడంతోపాటు భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయి. వర్షం నీరు వృథాకు అడ్డుకట్ట పడుతుంది. ఈ ఏడాది జిల్లాకు ఏడు వేలకుపైగా పంట కుంటల తవ్వకానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పలుచోట్ల ఇప్పటికే పనులు ప్రారంభం అయ్యాయి. వర్షాకాలం ప్రారంభం అయ్యేలోగా పంట కుంటల తవ్వకం పనులు పూర్తిచేయాలని జిల్లా అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.



రావికమతం మండలం తోటకూరపాలెంలో పంట కుంట తవ్వకం పనుల్లో ఉపాధి కూలీలు

రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మ, చిన్ననీటి వనరుల అభివృద్ధిపై దృష్టి సారించింది. ఉపాధి హామీ పథకం కింద చెరువుల్లో పూడిక తీత పనులు ఎప్పటి నుంచో జరుగుతుండగా, ఇప్పుడు రైతులకు అందుబాటులో, వారి పొలాల్లోనే వర్షం నీటిని నిల్వ చేయడానికి కుంటలను తవ్వడానికి ఉత్తర్వులు జారీ చేసింది. ఎటువంటి సాగునీటి వనరులు లేని ప్రాంతాల్లో 'పంట సంజీవని' పేరుతో నీటి కుంటల తవ్వకానికి ప్రాధాన్యం ఇచ్చింది. అధిక వర్షాలు కురిసినప్పుడు పొలాల్లో నుంచి బయటకుపోయే నీటిని రైతులు ఈ కుంటల్లోకి మళ్లించుకోవచ్చు. వర్షాలు మొహం చాటేసినప్పుడు ఈ కుంటల్లోని నీటిని వినియోగించుకుని పంటలను కాపాడుకోవచ్చు. అంతేకాక పంట కుంటల వల్ల నీరు వృథాకాకుండా, భూగర్భ జలాల్లు వృద్ధి చెందుతాయి.

7,200 నీటి కుంటలు మంజూరు

జిల్లాలో 7,200 నీటి కుంటలను తవ్వేందుకు జాతీయ ఉపాధి హామీ పథకం అధికారులు పరిపాలన పరంగా ఆమోదించారు. ప్రతి నీటి కుంట 13 మీటర్ల పొడవు, 9 మీటర్ల వెడల్పు వుంటుంది. ఒక కుంట తవ్వకానికి రూ.55,800, పర్యవేక్షణకు రూ.18,350, ఇతర ఖర్చులకు రూ.3,600 చొప్పున మొత్తం రూ.77,750 ఖర్చు అవుతుంది. వర్షం నీరు పంట కుంటలోకి రావడానికి, కుంటలో నుంచి బయటకు పోవడానికి రెండు మార్గాలను ఏర్పాటు చేస్తున్నారు. కుంట చుట్టూ రెండు వరుసల్లో గట్లు నిర్మిస్తున్నారు. ఒక వరుస గట్టుపై కూరగాయలు, రెండో వరుస గట్టుపై పండ్ల మొక్కలు పెంచుకోవచ్చు. కుంటలో చేప పిల్లలను పెంచవచ్చు. తద్వారా అదనపు ఆదాయన్ని పొందే అవకాశం వుంది. ప్రతి నీటి కుంటలో 2 లక్షల నుంచి 3 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేయవచ్చు. జిల్లాలో ఇప్పటికే 4,872 నీటి కుంటల తవ్వకం పనులు పూర్తయ్యాయి. మిగిలిన కుంటల తవ్వకం పనులు వివిధ దశల్లో వున్నాయి. జూన్‌లో వర్షాకాలం మొదల య్యేలోగా వీటి తవ్వకాలు పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు.

జూన్‌లోగా అన్ని నీటి కుంటల తవ్వకం



వర్షం నీటి వృథాను సాధ్యమైనంత వరకు అరికట్టి పంటల సాగుకు ఉపయోగ పడేలా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి ఉపాధి హామీ పథకం కింద ఏటా పూడిక తీతపనులు జరుగుతున్నాయి. ఈ ఏడాది కొత్తగా నీటి కుంటల నిర్మాణం చేపట్టాం. జిల్లాకు మంజూ రైన పంటకుంటల్లో ఇప్పటికే సగానికిపైగా తవ్వకం పనులు పూర్తయ్యాయి. జూన్ నెలా ఖరుకు అన్ని కుంటల తవ్వకం పనులు పూర్తవుతాయి.

\- పూర్ణిమాదేవి, డ్వామా పీడీ

ఈదురు గాలులతో వర్షం

అనకాపల్లి, ఎలమంచిలిలో లోతట్టు ప్రాంతాలు జలమయం

- పలుచోట్ల నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లు
- చల్లబడిన వాతావరణం
- ఎండ వేడిమి నుంచి ప్రజలకు ఉపశమనం



అనకాపల్లి గవరపాలెంలో జలమయమైన రహదారి

అనకాపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి- న్యూస్‌నెట్‌వర్క్):

జిల్లాలోని అన్ని మండలాల్లో గురువారం మధ్యాహ్నం తరువాత మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో ఈదురు గాలులు వీచాయి. ఈపీడీసీఎల్ సిబ్బంది పలుచోట్ల ముందు జాగ్రత్తచర్యలు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అక్కడక్కడా విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. గాలుల తీవ్ర తగ్గిన తరువాత విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. కాగా ఉదయం నుంచి మద్యాహ్నం వరకూ ఎండ తీక్షణంగా కాసింది. మూడు గంటల సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఆకాశంలో మేఘాలు కమ్ముకుని ఈదురుగాలులు, ఉరుములతో వర్షం కురిసింది. వాతావరణం చల్లబడడంతో ప్రజలు ఉపశమనం చెందారు. నువ్వు, వేరుశనగ, కూరగాయ పంటలకు వర్షం ఉపయోగపడుతుందని రైతులు చెబుతున్నారు.

అనకాపల్లి పట్టణంలో గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. 15 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు స్థానిక ఆర్ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు తెలిపారు. వర్షం కారణంగా డ్రైనేజీలు పొంగి రోడ్లపై ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచింది. ఎలమంచిలిలో 20 నిమిషాలపాటు ఈదురు గాలులు, ఉరుములతో భారీ వర్షం కురిసింది. దీంతో ఈపీడీసీఎల్ సిబ్బంది విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. తులసీనగర్, పెదపల్లి రైల్వే గేటు ప్రాంతాల్లో రెండు విద్యుత్ స్తంభాలు విరిగాయి. పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగి



చోడవరంలోని కొత్తూరు జంక్షన్‌లో భారీ వర్షం

పడ్డాయి. డ్రైనేజీలు పూడికతో నిండిపోవడంతో వర్షం నీరు రోడ్లపై ప్రవహించింది. కొత్తపేట మెయిన్ రోడ్డు, రైల్వే స్టేషన్ రోడ్డు నుంచి పెదపల్లి వెళ్లే ప్రధాన రహదారి జలమయం అయ్యాయి.

చోడవరం, కె.కోటపాడు, దేవరాపల్లి, గొలుగొండ, అచ్యుతాపురం, రాంబిల్లి, మునగపాక, తదితర మండలాల్లో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. గొలుగొండ మండలం కృష్ణాదేవిపేట ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో భారీ వృక్షం కూలి ప్రహరీ గోడపై పడింది. దీంతో గోడ కొంతమేర కూలిపోయింది. కశింకోటలో సుమారు గంటపాటు భారీ వర్షం కురిసింది. రహదారులపై పలుచోట్ల వర్షపు నీరు నిలిచిపోయింది. ద్విచక్ర వాహనచోదకులు, పాదచారులు ఇబ్బంది పడ్డారు.

ముగిసిన టెన్త్ జవాబు పత్రాల మూల్యాంకనం

- డీఈవో గిడ్డి అప్పారావునాయుడు



డీఈవోకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిప్యూటీ డీఈవో అప్పారావు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి):
అనకాపల్లిలోని మూడు కేంద్రాల్లో నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం (వ్యాల్యూయేషన్) పూర్తయ్యిందని జిల్లా విద్యా శాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్, ఎస్పీ నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు అందరి సహాయ, సహకారాలతో నిబంధనల ప్రకారం మూల్యాంకనం పూర్తిచేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈవో అప్పారావుతోపాటు పలువురు అధికారులు డీఈవో కార్యాలయానికి వచ్చి గిడ్డి అప్పారావునాయుడుకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

భీమిలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు ఆత్మహత్య



... వార్త 8వ పేజీలో

మరుగున పడినా పట్టించుకోరేం?

నిరుపయోగంగా సామాజిక మరుగుదొడ్లు

- సీఎస్ఆర్ నిధులు వృథా



అచ్యుతాపురం సంత వద్ద మరుగుదొడ్లకు తాళంవేసిన దృశ్యం



మోసయ్యపేట సంతలో నిరుపయోగంగా ఉన్న సామాజిక మరుగుదొడ్లు

అచ్యుతాపురం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి):

కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులు ప్రజావసరాలకు అనుగుణంగా వినియోగించకపోవడంతో అవి దుర్వినియోగమవుతున్నాయి. అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల ఎవరికీ ఉపయోగపడని పరిస్థితి నెలకొంది.

మత్స్యకారుల గ్రామమైన పూడిమడకలో ఏషియన్ పెయింట్స్ సీఎస్ఆర్ నిధులు రూ.10 లక్షలతో గతంలో సామాజిక మరుగుదొడ్లు



పూడిమడక శ్మశానవాటిక వద్ద ఉపయోగంలో లేని మరుగుదొడ్లు

నిర్మించారు. దీనిని శ్మశానం వద్ద నిర్మించడంతో ఎవరూ వినియోగించడం లేదు. దీంతో మరుగుదొడ్ల చుట్టూ తుప్పలు పెరిగిపోయి, గేట్లకు తుప్పుపట్టి అధ్వానంగా తయారయ్యాయి. అలాగే అచ్యుతాపురం సంతతో పాటు మోసయ్యపేట సంతలో ఒక్కొక్కటి రూ.10 లక్షల వ్యయంతో రెండు సామాజిక మరుగుదొడ్లు నిర్మించారు. ఇవి కూడా నిరుపయోగంగా ఉన్నాయి. గాజువాక రోడ్డులో రామన్నపాలెం వద్ద మోసయ్యపేట సంత జరుగుతుంది. ఈ సంత ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో జరుగుతుంటుంది. ఈ సంతలో గతంలో సామాజిక మరుగుదొడ్లు నిర్మించారు. కానీ ఒక్కరోజు కూడా వినియోగించ లేదు. ఎప్పుడూ తాళాలు వేసి ఉంటాయి. అదే విధంగా మండల కాంప్లెక్స్‌ను ఆనుకొని ఉన్న అచ్యుతాపురం

... మిగతా 8వ పేజీలో



ప్రజా దర్బార్‌లో వినతిపత్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి వంగలపూడి అనిత

సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్

- హోం మంత్రి అనిత
- నక్కపల్లిలో ప్రజల నుంచి 600కు పైగా వినతులు స్వీకరణ

నక్కపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి):
ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించడానికి ప్రతి వారం 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నామని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చెప్పారు. గురువారం ఇక్కడ తన క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజాదర్బార్‌కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు తరలి వచ్చారు. భూ సమస్యలు, కొత్త పెన్షన్లు, రేషన్‌కార్డులు, కుటుంబ కలహాలు, ఇతర సమస్యలకు సంబంధించి 600కుపైగా వినతిపత్రాలను మంత్రికి అందజేశారు. కొంతమంది దివ్యాంగులు, మహిళలతో మాట్లాడి, వారి సమస్యలను స్వయంగా ఆలకించారు. పోలీసు శాఖకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజాదర్బార్ వచ్చిన అర్జీలకు సంబం ధించిన సమస్యలను పరిష్కరించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నామని మంత్రి చెప్పారు.



అడుగంటిన చెరువులు

చోడవరం మండలం నరసాపురంలో అడుగంటిన పెద్ద ఊర చెరువు

- ఎండల తీవ్రతతో వేగంగా తగ్గిపోయిన నీటి నిల్వలు
- పశువులకు నీటి కోసం రైతులు ఆందోళన



దుడ్డుపాలెం పిల్లకాని చెరువులో అరకొరగా వున్న నీరు

చోడవరం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి):
వేసవి ఆరంభం నుంచే ఎండల తీవ్రత పెరిగిపోయింది. దీంతో చెరువుల్లో నీరు అడుగంటున్నది. కొన్నిచోట్ల ఇప్పటికే పూర్తిగా ఎండిపోయాయి. గత ఏడాది డిసెంబరు మొదటి వారం తరువాత నుంచి ఇటీవల వరకు వర్షం కురవలేదు. ఈ నెలలో ఒకటి, రెండుసార్లు చెదురుమదురుగా

... మిగతా 8వ పేజీలో

గోవాడలో క్రషింగ్‌కు మళ్లీ అంతరాయం

- ముగింపు దశలోనూ తప్పని సాంకేతిక సమస్యలు



షుగర్ ఫ్యాక్టరీలో చెరకు నిల్వలు (ఫైల్ ఫొటో)

చోడవరం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో మరోసారి చెరకు క్రషింగ్ నిలిచిపోయింది. ఆది నుంచీ ఫ్యాక్టరీని వెంటాడుతున్న సాంకేతిక సమస్యలు, క్రషింగ్ ముగింపు సమయంలోనూ వదల్లేదు. ముందుగా ప్రకటించిన మేరకు గురువారం సాయంత్రంతో ప్రస్తుత క్రషింగ్ సీజన్ ముగించాలి. అయితే మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో సాంకేతిక సమస్యతో క్రషింగ్ ఆగిపోయింది. కొద్దిసేపటి తరువాత వర్షం పడడంతో బగాస్ (చెరకు పిప్పి) నిల్వలు తడిసిపోయాయి. దీంతో ఫ్యాక్టరీని రన్నింగ్‌లో పెట్టి, సీజన్ ముగించేందుకు మరికొంత సమయం పడుతుంది. ఫ్యాక్టరీలో ఈ ఏడాది జనవరి 21న రెగ్యులర్ క్రషింగ్ ప్రారంభం అయిన విషయం తెలిసిందే. అయితే ఫ్యాక్టరీలో ఓవర్‌హాలింగ్ పనులు పూర్తికాకుండానే క్రషింగ్‌కు సిద్ధం కావడంతో గతంలో ఎన్నడూలేని విధంగా క్రషింగ్‌కు పలుమార్లు అవాంతరాలు ఎదురయ్యాయి. కాటాల వద్ద, ఫ్యాక్టరీ యార్డులో వద్ద రోజుల తరబడి చెరకుతో వాహనాలు నిలిచిపోవడం, ఎండ చెరకు ఎండిపోయి రికవరీ తగ్గిపోతుండడంతో రైతులు ఆందోళలు చేశారు. మొత్తం మీద కిందామీదా పడుతూ క్రషింగ్‌ను కొనసాగించి, ఈ నెల 5వ తేదీ నుంచి క్రషింగ్‌ను నిలిపివేస్తున్నట్టు యాజమాన్యం గతంలోనే ప్రకటించింది. అయితే ఫ్యాక్టరీకి చెరకు రావడం ఆగిపోయే వరకు క్రషింగ్ చేయాల్సి వుండడంతో మరికొద్ది రోజులు పొడిగించారు. బుధవారంనాటికి లక్షా 9 వేల టన్నుల చెరకు క్రషింగ్ చేశారు. మిగిలిన చెరకును కూడా క్రషింగ్ చేసి గురువారంతో సీజన్ ముగిద్దామనుకున్నారు. అయితే గురువారం మధ్యాహ్నం సాంకేతిక సమస్యలతో క్రషింగ్ ఆగిపోయింది.

కలుషితమవుతున్న పూడిమడక ఉప్పు

- ⏩ కాలుష్యం, వ్యర్థ జలాలే కారణమంటున్న రైతులు
- ⏩ కంపెనీల ముడిసరుకు బూడిద పడి రంగు మారుతున్న ఉప్పు
- ⏩ నష్టాలు వస్తున్నాయంటున్న గళ్లీల రైతులు


పూడిమడక ఉప్పు గళ్లీ వద్ద రోడ్డుపై వెళ్తున్న భారీ వాహనాలు


పూడిమడక ఉప్పు గళ్లీ

అచ్యుతాపురం రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలో పూడిమడక ఉప్పు కలుషితమవుతోంది. వివిధ కంపెనీల వ్యర్థజలాలు, ముడిసరకుల ధూళి కారణంగా ఉప్పు రంగు మారడంతో ఈ దుస్థితి నెలకొంది. దీంతో ఉప్పు విక్రయాలు సాగక నష్టపోతున్నామని గళ్లీల రైతులు లబోదిబోమంటున్నారు.

మండలంలోని పూడిమడక గళ్లీల్లో తయారైన ఉప్పు కలుషితమవుతోంది. వివిధ కంపెనీల వ్యర్థజలాలు సముద్రంలో విడిచి పెట్టడంతో తెల్లగా ఉండాల్సిన ఉప్పు రంగు మారిపోతోంది. పూడమడక గ్రామంలో 60 ఎకరాల్లో ఉప్పుగళ్లీలు ఉన్నాయి. దశాబ్దాల నుంచి 56 మంది దళిత, నిరుపేద కుటుంబాలకు ఉప్పు తయారీకి ప్రభుత్వం అనుమతించింది. ప్రతీ ఏటా వీరంతా వేసవి కాలంలో 4 నెలలపాటు ఉప్పును పండిస్తూ జీవనం సాగిస్తున్నారు. సెజ్‌లో పలు కంపెనీలు ఏర్పాటు కావడంతో వాటి వ్యర్థ జలాలు గళ్లీలకు వచ్చే సముద్రపు నీటిలో కలవడంతో ఆ నీరు కలుషితమై ఉప్పు పంట గణనీయంగా తగ్గిపోతోంది. దీనికి తోడు పూడిమడక గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఒక కంపెనీకి పెద్ద లారీలతో నల్లని బూడిద వంటి ముడి సరకు వస్తున్నది.

ఈ సరుకును తీసుకువస్తున్న లారీలపై టార్పాలిన్లు కప్పకపోవ డంతో ఆ దుమ్ము సమీపంలో మడులల్లో పడి ఉప్పు రంగు మారుతోందని గళ్లీల నిర్వాహకులు వాపోతున్నారు. దీంతో ఉప్పును ఎవరూ కొనుగోలు చేయక నష్టపోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కంపెనీ యాజమాన్యానికి తాము ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ఉప్పు కుప్పలను కప్పేందుకు పరదాలను అందించాలని తాము కోరినా పట్టించుకోలేదన్నారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని పూడిమడక ఉప్పు గళ్లీ రైతులు కోరుతున్నారు.

ఈదురు గాలులతో భారీ వర్షం

⏩ కూలిన విద్యుత్ స్తంభాలు, విరిగిన చెట్లు కొమ్మలు ⏩ విద్యుత్ సరఫరాకు అంతరాయం


ఎలమంచిలి పట్టణంలో వర్షం కురుస్తున్న దృశ్యం

ఎలమంచిలి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో గురువారం సాయంత్రం 20 నిమిషాల పాటు ఈదురుగాలులు, ఉరుములతో భారీ వర్షం కురిసింది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై ఉరుములతో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులకు తులసీనగర్, పెదపల్లి రైల్వే గేటు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పలు చోట్ల చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గత కొద్ది రోజులుగా భానుడి ప్రతాపానికి అల్లాడిపోతున్న ప్రజలకు గురువారం నాటి వర్షంతో ఉపశమనం పొందారు.

ఇదిలా ఉండగా మునిసిపాలిటీలో రోడ్లపై పలు చోట్ల వర్షపు నీరు నిలిచిపోయింది. కొద్దిపాటి వర్షానికే కొత్తపేట, ఆర్‌ఎస్ రోడ్డు నుంచి పెదపల్లి వెళ్లే రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఈ ప్రాంతాల్లో డ్రైనేజీలు ఆక్రమించడంతోపాటు ఇళ్ల ముందు పెద్ద ర్యాంపులు నిర్మించడంతో రోడ్లపై నీరు నిలిచిపోతోంది. పెద్ద వర్షం పడితే పరిస్థితి ఏమిటని ఆ ప్రాంతాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పంది తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

అచ్యుతాపురంలో..

అచ్యుతాపురంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాయంత్రం నాలుగు నుంచి సుమారు 45 నిమిషాలపాటు కుండపోత వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎండవేడితో సతమతమవుతున్న ప్రజలు వర్షం కురియడంతో ఉపశమనం పొందారు.

రాంబిల్లిలో..

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం సాయంత్రం వర్షం కురిసింది. ఉదయం నుంచి సాయంత్రం 4 గంటలు వరకు ఎండ తీవ్రంగా కాసింది. సాయంత్రం 5 గంటలు ప్రాంతంలో ఆకాశం మేఘావృతమై అరగంటసేపు వర్షం కురిసింది. ఎండ వేడిమి, ఉక్కపోతతో తల్లడిల్లిపోయిన మండల ప్రజలు వర్షానికి సేదదీరారు.

రోడ్డు తవ్వారు.. పూడ్చడం మరిచారు


గురువారం పడిన వర్షానికి బావిలా మారిన దృశ్యం

అచ్యుతాపురం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మార్టూరు రోడ్డులో గోతులు పూడ్చడం ప్రహసనంగా మారింది. అచ్యుతాపురం అయ్యప్పస్వామి ఆలయం నుంచి సెజ్ పునరావాస కాలనీ వరకు గల ఐదు కిలోమీటర్ల పొడవు రోడ్డు గోతుల మయమైంది. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో అసలు పట్టించుకోకపోవడంతో అడుగుకొక గొయ్యి ఉండేది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గోతులు పూడ్చడానికి వెదురువాడ పంచాయతీ పూనుకొంది. ముందుగా గోతుల్లో మట్టిని ఎక్స్‌కవేటర్ సాయంతో తొలగించి కాంక్రీట్ వేయడం ప్రారంభించారు. చిన్న చిన్న గోతులు కాంక్రీట్‌తో కప్పేశారు. కాని పెద్ద గోతుల్ని వదిలేశారు. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు తవ్వక ముందు మట్టయినా ఉండేది. తవ్వేసిన తర్వాత పెద్ద గోతులు ఏర్పడి వాహన రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ఈపెద్ద గోతులు తవ్వి 20 రోజులు దాటిపోయింది. గురువారం సాయంత్రం అచ్యుతాపురంలో వర్షం కురియడంతో నీరు గుంతలో చేరడంతో నుయ్యిలా మారింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి గుంతను పూడ్చాలని వాహన చోదకులు కోరుతున్నారు.

అభివృద్ధే లక్ష్యంగా మోదీ పాలన

బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావు


బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావు తదితరులు

ఎస్.రాయవరం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేదల అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అన్నారు. మండలంలోని గోకులపాడులో నిర్వహించిన బీజేపీ పాయకరావుపేట నియోజకవర్గ క్రియాశీలక కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పరమేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రతీ కార్యకర్త గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు.

గ్రామస్థాయి నుంచి బీజేపీని పటిష్ఠత చేసేందుకు కార్యకర్తలు నాయకులు కృషి చేయాలన్నారు. అంతకు ముందు ధర్మవరం అగ్రహారంలో బీజేపీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇన్‌చార్జి కర్రి చిట్టిబాబు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు, నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగం రమేష్, నాయకులు ఎస్. సూర్యారావు, ధూళి నూకరాజు, నానాజీ, గాంధీ, రాయి కృష్ణ, కొరుప్రోలు రమణ పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ వద్దు.. రింగు రోడ్డే ముద్దు

ఆర్డీవోకు స్పష్టం చేసిన నిర్వాసితులు


నిర్వాసితులతో సమావేశం జరుగుతున్న దృశ్యం

అచ్యుతాపురం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): అచ్యుతాపురం జంక్షన్‌లో ఫ్లైఓవర్‌కి బదులు రింగు రోడ్లు వేయాలని నిర్వాసితులు స్పష్టం చేశారు. గురువారం స్థానిక శ్రీశక్తి భవనంలో ఆర్‌డీఓ ఆయిషా సమక్షంలో జరిగిన నిర్వాసితుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వరకు వంద అడుగుల రోడ్డు నిర్మిస్తున్నారని, అదేవిధంగా అచ్యుతాపురం నుంచి పూడిమడక వరకు వంద అడుగుల రోడ్డు నిర్మిస్తే తాము భూములు ఇవ్వడానికి సిద్ధమన్నారు. అప్పన్నపాలెం నుంచి పూడిమడక రోడ్డులో గల సెజ్ ముఖద్వారం వరకు పీసీపీఐఆర్ నిధులతో వంద అడుగుల రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలున్నాన్నారు. వెదురువాడ నుంచి దుప్పితూరు చెరువు మీదుగా ప్రభుత్వ భూముల గుండా రోడ్డు నిర్మించాలని వారు ప్రతిపాదించారు. అలాగే అచ్యుతాపురం జంక్షన్‌లో నాలుగు రోడ్ల విస్తరణ చేయాలని సూచించారు. అచ్యుతాపురం జంక్షన్‌లో ఫ్లైఓవర్ వేయడం వల్ల ఎవరికీ ఉపయోగం ఉండదన్నారు. నిర్వాసితుల అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని ఆర్డీఓ ఆయిషా తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్డీఏ, ఆర్అండ్‌బీ అధికారులు, నిర్వాసితుల పక్షాన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, ఎలమంచిలి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి రాజాన సన్యాసినాయుడు, సీపీఎం జిల్లా ఉపాధ్యక్షుడు రొంగలి రాము, నాయకులుపల్లి శేషగిరిరావు, దేశంశెట్టి అప్పలనాయుడు, సూర్యచంద్ర, కరణం రాజు, కూండ్రపు వెంకునాయుడు, కొరుప్రోలు రామారావు, పంచదార్ల రవి తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరాలతో గ్రామాల్లో నిఘా


పెదరాంభద్రపురంలో డ్రోన్ కెమెరాతో పరిశీలిస్తున్న దృశ్యం

పాయకరావుపేట, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాల నియంత్రణకు డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతున్నట్టు సీఐ జి.అప్పన్న తెలిపారు. గురువారం మండలంలోని పెదరాంభద్రపురం, చినదర్సాపురం, అరట్లకోట తదితర గ్రామాల్లో అనుమానిత ప్రదేశాలతోపాటు ఓపెన్ డ్రింక్ ఏరియాలు, మహిళలు ఎక్కువగా తిరిగే ప్రదేశాలను పోలీసులు డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినా, మహిళలు, బాలలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి : హోం మంత్రి అనిత


మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లను అభినందిస్తున్న దృశ్యం

పాయకరావుపేట, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని రైతులకు మెరుగైన సేవలు అందించేలా స్థానిక మార్కెట్ కమిటీ పాలకవర్గం కృషిచేయాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఇటీవల నియమితులైన మార్కెట్ కమిటీ ఛైర్మన్ దేవర సత్యనారాయణ, వైస్ ఛైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావుతోపాటు పలువురు డైరెక్టర్లు గురువారం నక్కపల్లిలోని క్యాంపు కార్యాలయంలో హోం మంత్రి వి.అనితను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని మంత్రి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధితో పాటు రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, నాయకులు కురందాసు నూకరాజు, పల్లా విలియంకేరి, పిర్ల కల్యాణి, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి హోం మంత్రి పరామర్శ

⏩ ఆపరేషన్ చేయిస్తానని హామీ


శ్రీనును పరామర్శిస్తున్న హోం మంత్రి అనిత

నక్కపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): తాటి చెట్టుపై నుంచి పడిపోయి వెన్నెముక దెబ్బతినడంతో 2 నెలల నుంచి ఇంటి వద్దే వున్న గీత కార్మికుడు ఇంటికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత వెళ్లి పరామర్శించారు. చినదొడ్డిగల్లు గ్రామానికి చెందిన దుంగల శ్రీను తాటి చెట్టుపై నుంచి పడిపోవడంతో వెన్నెముకకు తీవ్రగాయమైంది.ఆపరేషన్‌కు బోలెడు ఖర్చవుతుందని చెప్పడంతో ఇంటి వద్దే వుండిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న హోం మంత్రి అనిత నేరుగా శ్రీను ఇంటికి వెళ్లారు. మంచంపై కదల్లేని పరిస్థితిలో వున్న శ్రీనుతో మాట్లాడారు. ధైర్యం చెప్పారు. త్వరలో ఆపరేషన్ చేయిస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఆమె వెంట టీడీపీ నాయకులు వున్నారు.

కన్నుల పండువగా పండిత సభ


శివాలయంలో సదస్యం నిర్వహిస్తున్న వేదపండితులు

నక్కపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉపమాక శివాలయంలో శివ,పార్వతుల వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి సదస్యం (పండిత సభ) కన్నుల పండువగా జరిగింది. తొలుత ఆలయ అర్చకులు వెలవలపల్లి మహేశ్, సంతోశ్ ఆధ్వర్యంలో ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై స్వామివారు,అమ్మవారి ఉత్సవమూర్తులను వుంచి సదస్యం నిర్వహించారు. కర్ణాటకకు చెందిన కులకర్ణి, అమలాపురానికి చెందిన సాయిశర్మ, ఎలమంచిలి వేద పాఠశాల వేద నిపుణుల బృందం చతుర్వేద పారాయణం చేశారు. ఆద్యంతం ఈ పండిత సభ విశేషంగా అలరించింది. ఈ సందర్భంగా వేదపండితులను ఉపమాక దేవస్థానం మాజీ ఛైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, సింగంశెట్టి బాబాజీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

ఇళ్లు కోల్పోయిన వారికి రూ. 25 లక్షలు ఇవ్వాలి

⏩ ఆర్డీవోకు వినతిపత్రం ఇచ్చిన నిర్వాసితులు


ఆర్డీవో రమణకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నక్కపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా ఇళ్లు కోల్పోయిన రైతులందరికీ రూ.25 లక్షల పరిహారం, ప్యాకేజీ ఇవ్వాలని, ఉపాధి కోల్పోయిన వారికి రూ. 15 లక్షలు ఇవ్వాలని నిర్వాసితులు డిమాండ్ చేశారు. గురువారం చందనాడ గ్రామంలో ఆర్డీవో వీవీ రమణ గ్రామసభ నిర్వహించారు. నిర్వాసిత రైతుల సమస్యలను వైసీపీ నాయకులు వీసం రామకృష్ణ, తళ్లా భార్గవ్, అప్పలస్వామి, గంటా తిరుపతిరావు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు, రైతు సంఘం ప్రతినిధులు సూరకాసుల పెదకాపు, అమలాపురం సర్పంచ్ పెదపూడి శంకరరావు, తదితరులు ఆర్డీవో రమణకు వివరించారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు, ఇళ్లు కోల్పోయిన వారికి పరిహారం ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఆర్డీవో చెప్పారు.

క్రికెట్‌లో రాణిస్తే మంచి గుర్తింపు

టీడీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్


రాజయ్యపేట జట్టును అభినందిస్తున్న వెంకటేశ్

నక్కపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): క్రికెట్‌లో నిరుపేద క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రంజీ, జాతీయ జట్లకు ఎంపికై గుర్తింపు తెచ్చుకున్నారని టీడీపీ మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్ అన్నారు. గురువారం బోయపాడులో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేత రాజయ్యపేట జట్టును వెంకటేశ్ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల గ్రామంలో నిర్వహించిన టోర్నమెంట్‌లో 60 జట్లు పాల్గొనడం చాలా గొప్ప విషయమన్నారు. మత్స్యకార యువకుల్లో ఎంతో మంది క్రీడాకారులు, ఉన్నత విద్యావంతులు వుండడం చాలా గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో రాజయ్యపేట ఉప సర్పంచ్ పిక్కి కొండలరావు, పిక్కి కోదండరావు (బుజ్జి), అప్పలరాజు, సుధారాజు, వాసుపల్లి ఏసు, తాతాజీ, చిన్నారి, నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

గణితం ప్రతిభా పరీక్షలో విజేతలకు ప్రోత్సాహకాలు

ఎలమంచిలి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏటికొప్పాక జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గణితం ప్రతిభా పరీక్షల్లో విజేతలకు రాజ్‌కమల్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రాజ్‌కమల్ ఫౌండేషన్ ప్రతినిధులు జయరాం, జయప్రకాశ్‌లు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న మేధాశక్తిని వెలికితీసేందుకు ఇటువంటి ప్రతిభ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు హోం మంత్రి సమీక్షా సమావేశం

పాయకరావుపేట, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత శుక్రవారం పాయకరావుపేటలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని ఎంపీడీఓ ఎ.జయప్రకాశరావు తెలిపారు. స్థానిక పంచాయతీరాజ్ శాఖ అతిథి గృహంలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు రాష్ట్ర హోం మంత్రి అనిత నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన అధికారులతో సమావేశమవుతారన్నారు. అన్ని శాఖల అధికారులు తమ శాఖలకు చెందిన పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఎంపీడీఓ జయప్రకాశరావు తెలిపారు.

ఇండో నేపాల్ కప్ క్రికెట్ టోర్నీకి భరత్ ఎంపిక


క్రికెటర్ భరత్

రాంబిల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ఇంటర్నేషనల్ ఇండో- నేపాల్ కప్ 2025 చాంపియన్‌షిప్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఇండియా తరపున ఆడేందుకు మండలంలోని గొరపూడి పంచాయతీ శివారు అప్పన్నపాలెంకు చెందిన గొర్లి భరత్ ఎంపిక య్యాడు. రాష్ట్ర నైన్ ఏ సైడ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నమెంట్‌లో గొర్లి భరత్‌ను నేషనల్ టీమ్‌కు ఎంపిక చేశారు. ఈ మేరకు ఆ సంస్థ నుంచి భరత్‌కు సమాచా రం అందింది. మే 26 నుంచి 31వ తేదీ వరకు నేపాల్‌లో ఈ టోర్నమెంట్ జరుగుతుంది. ఆల్‌రౌండర్‌గా భరత్ రాణిస్తున్నాడు. నేషనల్ క్రికెట్ టీమ్‌కు ఎంపికైన భరత్‌కు గ్రామపెద్దలు, క్రికెట్ అభిమానులు అభినందించారు.

సాగర్ కవచ్ సందర్భంగా వాహనాల తనిఖీ


వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

అచ్యుతాపురం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మెరైన్, నేవీ, పోలీసులు గురువారం సాగర్ కవచ్ కార్యక్రమాన్ని అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల పరిధిలో గల తీరప్రాంతాల్లో నిర్వహించారు. సాగర మార్గం ద్వారా ఉగ్రవాదులు, అసాంఘిక శక్తులు వస్తే వారిని గుర్తించి ఎలా పట్టుకోవాలనే దానిపై బుధ, గురు వారాలు రెండు రోజులు ఎక్సర్‌సైజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూడిమడక తీరంలో నుంచి అచ్యుతాపురం వైపు వెళ్లే దారులన్నిటిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి వాహనాలు తనిఖీలు నిర్వహించారు. పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్, మెరైన్ సీఐ సింహాద్రి నాయుడు, అచ్యుతాపురం సీఐ నమ్మి గణేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

'ఉపాధి హామీ కూలీల బకాయిలు చెల్లించాలి'


ఉపాధి కూలీల సమస్యలను తెలుసుకుంటున్న దేముడునాయుడు

రాంబిల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ కూలీల బకాయిలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి.దేముడునాయుడు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండలంలోని లోవపాలెంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 వారాలుగా పనిచేస్తున్న కూలీలకు చెల్లింపులు లేకుంటే వారు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. కూలీలకు చెల్లింపులు వెంటనే చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నేత ఎరిపెల్లి రాము, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పాత ఇనుప షాపులో రక్తపొడ హతం

అచ్యుతాపురం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): గాజువాక రోడ్డులో గల పాత ఇనుప షాపులో రక్త పొడ పామును స్థానికులు గురువారం సాయంత్రం చంపారు. ఇనుప తుక్కు కింద ఉన్న పామును కార్మికులు గుర్తించారు. చాలా పెద్దదిగా ఉండడంతో ముందుగా భయపడ్డారు. అయితే ఇది రక్తపొడ పాము అని, దీనికి పగలు కళ్లు కనబడవని, రాత్రి దీనిని పట్టుకోవడం కష్టమని రైతులు చెప్పడంతో అంతా కలిసి చంపివేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎస్.రాయవరం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొరుప్రోలు, ఎస్.రాయవరం సబ్ స్టేషన్‌ల పరిధిలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి ఈఈ రాజశేఖర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని బసవపాడు, లింగరాజుపాలెం, కర్రివానిపాలెం, వెంకటాపురం, సైతారుపేట, సర్వసిద్ధి, వేమగిరి, పేటసూదిపురం, వాకపాడు, జేవీపాలెం, గుడివాడ, గుర్రాజుపేట, ఎల్‌పీఆర్‌పేట, పెదఉప్పలం, రేవుపోలవరం, చినఉప్పలం, వాతాడ, బంగారమ్మపాలెం గ్రామాలతోపాటు చినఉప్పలం ఆక్వా సర్వీసులు, కొరుప్రోలు కాయిల్ పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ లైన్లపై ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనుల్లో భాగంగా సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

'బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తే చర్యలు'

ఎలమంచిలి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ఎక్కడైన బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్ఐ సోమయ్య తెలిపారు. గురువారం మునిసిపాలిటీ పరిధిలోని పెదపల్లిలో స్థానికులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ సోమయ్య మాట్లాడుతూ బెల్ట్ దుకాణాలు ఏర్పాటు చేసినా, అందుకు వేలం పాటలు నిర్వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానికులకు ఆయన పలు సూచనలు చేశారు.

ఈ-శ్రమ్ నమోదుపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వరరావు

ఎలమంచిలి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ఈ-శ్రమ్ ద్వారా అర్హులంతా తమ పేర్లను నమోదు చేయించుకోవాలని కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వరరావు సూచించారు. గురువారం స్థానిక మెప్మా కార్యాలయంలో ఈశ్రమ్ రిజిస్ట్రేషన్లు నమోదు, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ అనుబంధ ఉపాధి పనివారు, భవన నిర్మాణ కార్మికులు, స్వయం ఉపాధి పొందేవారికి సామాజిక భద్రత కల్పించే ఉద్దేశంతో ఈ శ్రమ్ నమోదు జరుగుతుందన్నారు. ఈ-శ్రమ్ నమోదులో అర్హులైన వారందరినీ నమోదు చేయించేందుకు ఆర్‌పీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సందర్భంగా పలువురికి ఈశ్రమ్ నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

కొత్తవీధి కూడలి నుంచి
త్వరలో బీటీ రోడ్డు నిర్మాణం

- 26వ వార్డు కౌన్సిలర్ పద్మావతి, టీడీపీ ప్రధాన కార్యదర్శి విజయ్


అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న చింతకాయల పద్మావతి, విజయ్

నర్సీపట్నం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని కొత్తవీధి జంక్షన్ నుంచి శ్మశానవాటిక వరకు రూ1.35 కోట్లతో త్వరలో బీటీ రోడ్డు, సైడు కాలువల పనులు చేపట్టనున్నట్టు 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, టీడీపీ ప్రధాన కార్యదర్శి విజయ్ తెలిపారు. మునిసిపాలిటీలోని 6, 7, 9 వార్డుల్లో గురువారం పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ మూడు వార్డుల్లో రూ.54 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు చెప్పారు. గత ప్రభుత్వం తొమ్మిదో వార్డులో ఎటువంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పెదబొడ్డేపల్లి ట్యాంక్ బండ్ పనులు, రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత లేవని ఆరోపించారు. నర్సీపట్నంలో ట్యాంక్ బండ్ పనులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూ.4.5 కోట్లు మంజూరు చేయించారని వివరించారు. ఏడో వార్డులో రూ.43 లక్షలు ఒక రోడ్డుకి కేటాయించారన్నారు. త్వరలో పనులు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రావాడ లక్ష్మి, అద్దేపల్లి సౌజన్య, రావాడ నాయుడు, రాజా, అద్దేపల్లి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో
రూ.10 కోట్లతో తారు రోడ్ల నిర్మాణం

- ప్రాజెక్టు వర్క్స్ ఈఈ ప్రసాద్ వెల్లడి
- గిడుతూరు- సుంకపూర్ రోడ్డు పనులు పరిశీలన


గిడుతూరు- సుంకపూర్ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఈఈ ప్రసాద్

మాకవరపాలెం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : నర్సీపట్నం నియోకవర్గంలో పది కోట్ల రూపాయలతో తారు రోడ్డు పనులు చేపడుతున్నట్టు ప్రాజెక్టు వర్క్స్ ఈఈ ప్రసాద్ తెలిపారు. గిడుతూరు గ్రామంలో ప్రాజెక్టు నిధులతో చేపట్టిన గిడుతూరు- సుంకపూర్ రోడ్డు పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాతవరం, గొలుగొండ, మాకవరపాలెం మండలాల్లో నాబార్డు నిధులతో కొత్తగా తారు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. గిడుతూరు- సుంకపూర్ రోడ్డ పనులు రూ.1.8 కోట్లతో జరుగుతున్నాయన్నారు. వర్షాకాలం లోపు ఈ పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించినట్టు చెప్పారు. ఆయన వెంట డీఈ సత్యనారాయణ ఉన్నారు.

గొలుగొండ మండలంలో కుండపోత

- ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో భారీ వర్షం
- కృష్ణాదేవిపేట ఆర్టీసీ బస్ స్టేషన్ ఆవరణలో కూలిన చెట్టు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం


గొలుగొండ మండలం జోగంపేటలో భారీగా కురుస్తున్న వర్షం

గొలుగొండ/ కృష్ణాదేవిపేట, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : వాతావరణంలో మార్పుల కారణంగా మండలంలో గురువారం ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ మండినప్పటికీ సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమైంది. అనంతరం ఉరుములు, మెరుపులతో కుండపోతగా వర్షం పడింది. దీంతో గొలుగొండ, జోగంపేట, పాతమల్లంపేట, పాకలపాడు, చీడిగుమ్మల, పప్పుశెట్టిపాలెం, కొత్తమల్లంపేట, ఏఎల్‌పురం, కొంగశింగి, సీహెచ్.నాగాపురం, లింగంపేట, పాతకృష్ణాదేవిపేట తదితర గ్రామాల్లో ఎక్కడ చూసినా వర్షపు నీరే కనిపించింది. కృష్ణాదేవిపేట ఆర్టీసీ బస్ స్టేషన్‌లో భారీ వృక్షం కూలిన ప్రహరీ గోడపై పడడంతో దెబ్బతింది. వర్షం కారణంగా గంటల


కృష్ణాదేవిపేట ఆర్టీసీ బస్ స్టేషన్‌లో ప్రహరీపై కూలిన చెట్టు

తరబడి విద్యుత్ విద్యుత్ సరఫరాలకు అంతరాయం ఏర్పడింది. మెరక దుక్కులకు ఈ వర్షం మేలు చేస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


కృష్ణాదేవిపేటలో...

పల్లెల్లో ఘనంగా అమ్మవార్ల పండుగలు

నర్సీపట్నం, ఏప్రిల్ 10(ఆంధ్రజ్యోతి) : పల్లెల్లో అమ్మవార్ల వేడుకలు గురువారం అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ఇందులో భాగంగా నర్సీపట్నంలోని పెదబొడ్డేపల్లిలో మరిడిమహాలక్ష్మి పండుగను మరింత ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి పెద్ద జాగారం సందర్భంగా స్టేజి ప్రొగ్రామ్‌లు, నేల డ్యాన్సులు, డప్పులు, శక్తి వేషాలు వంటివాటిని ప్రదర్శించారు. గురువారం పండుగ సందర్భంగా అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. పసుపు, కుంకుమ, చీరలు వంటి వాటితో పాటు పిడతలతో నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఈ వేడుక మరింత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎటువంటి గొడవలు జరగకుండా పట్టణ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

నర్సీపట్నం అర్బన్ : కొత్తలక్ష్మీపురంలో మరిడి మహాలక్ష్మి పండుగను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యుద్దీపాలంకరణలో గ్రామం ధగధగలాడుతోంది. రాత్రికి ఏర్పాటైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



పెదబొడ్డేపల్లిలో క్యూలో వస్తూ మరిడి మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

మాకవరపాలెం మండలంలో...

మాకవరపాలెం :మండలంలోని ఐదు గ్రామాల్లో గురువారం మరిడిమాంబ పండుగను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎరకన్నపాలెం, జి.వెంకటాపురం, ధర్మవరం, కొత్తపాలెం, చినరాచపల్లి, రామన్నపాలెం గ్రామాల్లో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా వేకువజాము నుంచి అమ్మవారికి విశేష పూజలు ప్రారంభమయ్యాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పసుపు, కుంకుమ వంటి వాటిని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రికి ఏర్పాటైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భక్తులకు అసౌకర్యం తలెత్తకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

గొలుగొండ మండలంలో...

గొలుగొండ : గుండుపాల పంచాయతీ శివారు కొత్తూరు గ్రామంలో మరిడమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువనే అమ్మవారికి విశేష అలంకరణలు, పూజలు అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి రావడంతో కోలాహల వాతావరణం నెలకొంది. రాత్రికి ఏర్పాటైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉత్సవ కమిటీ ప్రతినిధులు కుచ్చర్లపాటి రవివర్మ, కొరుప్రోలు చంటి, గోవింద్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నర్సీపట్నం, ఏప్రిల్ 10(ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీ పరిధిలోని విద్యుత్ వైర్లు కింద ఉన్న చెట్ల కొమ్మలను శుక్రవారం తొలగించనున్నట్టు ఈపీడీసీఎల్ అధికారి రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, డీఎస్పీ కార్యాలయం ప్రాంతం, పీనారిపాలెం, డిగ్రీ కళాశాల, అయ్యన్న కాలనీలలో ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని వివరించారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

అసంఘటిత కార్మికులు ఈ-శ్రమ్‌లో నమోదు కావాలి


మాట్లాడుతున్న జిల్లా కో-ఆర్డినేటర్ జగదీశ్వరరావు

నర్సీపట్నం, ఏప్రిల్ 10(ఆంధ్రజ్యోతి): అసంఘటిత కార్మికులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ-శ్రమ్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని కామన్ సర్వీస్ సెంటర్ జిల్లా కో-ఆర్డినేటర్ జగదీశ్వరరావు సూచించారు. మెప్మా కార్యాలయంలో గురువారం ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. జుమాటో, గిగ్ వర్కర్స్, ఫ్లిప్ కార్టు, అమెజాన్ వంటి సంస్థల్లో డెలివరీ బాయ్స్‌గా పని చేస్తున్నవారు, ఇళ్లలో పని చేసేవారు, కేర్ టేకర్స్ ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు అసంఘటిత కార్మికులుగా ఉన్నారన్నారు. ఆధార్ జెరాక్స్, బ్యాంక్ ఖాతా, ఆధార్‌తో అనుసంధానం చేసిన ఫోన్ నెంబరుతో ఈ-శ్రమ్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీవో రమాదేవి, కార్మిక శాఖ ఉద్యోగి వర్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలకు
సకాలంలో పౌష్టికాహారం

- గొలుగొండ సీడీపీవో శ్రీగౌరి

కృష్ణాదేవిపేట, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో గల గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం సకాలంలో అందించడంతో పాటు వారి ఆరోగ్యాన్ని సంరక్షించాలని గొలుగొండ సీడీపీవో శ్రీగౌరి అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా కృష్ణాదేవిపేట అల్లూరి పార్కులో గురువారం గొలుగొండ, నాతవరం మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలకు ఏర్పాటైన అవగాహన సదస్సులో సీడీపీవో మాట్లాడారు. పిల్లల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి నివారించాలన్నారు. ఊబకాయాన్ని తగ్గించేందుకు ఆరోగ్యకరమైన అలవాట్లు చేసుకునేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సత్యశ్రీ, సత్యవతి, నాగజ్యోతి, విజయలక్ష్మి, సూర్యప్రభ, బీపీసీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


ఉపాధ్యాయ సంఘ కార్యాలయ స్థలం విక్రయం?

- వడ్డాది ఉప సర్పంచ్, టీడీపీ, జనసేన నాయకులు


ఏపీటీఎఫ్‌కు కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న వడ్డాది నాయకులు

బుచ్చెయ్యపేట, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలో వడ్డాది దొరబాబు కాలనీలో ప్రభుత్వం ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘానికి కేటాయించిన స్థలాన్ని విక్రయానికి పెట్టినట్టు స్థానిక ఉపసర్పంచ్ దాడి సూర్య నాగేశ్వరరావు, టీడీపీ టౌన్ అధ్యక్షుడు దొండా నరేశ్, జనసేన నేత అడపా నర్సింహమూర్తి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎస్.సత్యనారాయణ ఆరోపించారు. గురువారం సంబంధిత స్థలాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘానికి అప్పటి ప్రభుత్వం 1999లో సర్వేనంబరు 49లో మూడు సెంట్ల స్థలం కేటాయించారన్నారు. ఈ మేరకు పట్టాను కూడా మంజూరైనట్టు చెప్పారు. సంబంధిత స్థలాన్ని ఇటీవల స్థానికంగా ఓ ప్రైవేట్ వ్యక్తికి ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు విక్రయిస్తున్నట్టు ఆరోపించారు. ఒకవేళ భవనం నిర్మించకుంటే స్థలాన్ని పంచాయతీకి అప్పగించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాధవరావు, తలారి శంకర్, ఎస్ఎంసీ చైర్మన్ అక్కిరెడ్డి కనక, కోవెల వెంకటరమణ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

'విద్యుత్ ఉద్యోగుల సదస్సు జయప్రదం చేయండి'


చోడవరంలో పోస్టర్లు విడుదల చేస్తున్న సంఘ నాయకులు, ఉద్యోగులు

చోడవరం. ఏప్రిల్10(ఆంధ్రజ్యోతి): విశాఖలో ఈనెల 12న నిర్వహిస్తున్న విద్యుత్ ఉద్యోగుల ప్రాం తీయ సదస్సు విజయవంతం చేయాలని కోరుతూ, గురువారం స్థానిక సబ్ స్టేషన్‌లో విద్యుత్ ఉద్యోగులు పోస్టర్ ఆవిష్కరించారు. యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సులో పర్మినెంట్, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. విద్యుత్ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేపాడ సత్యనారాయణ, ప్రేమ చంద్రశేఖర్, అవతారం, శేషు, గణేశ్‌కుమార్, మహేశ్ తపాల్గొన్నారు.

దేవరాపల్లి: కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఈనెల 12న జరగనున్న ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని స్థానిక సబ్ స్టేషన్ వద్ద గురువారం పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ కార్యదర్శి చంద్రశేఖర్, బి.రాము, అవతారం తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ


నియామకపత్రం అందుకొంటున్న సత్యనారాయణ

బుచ్చెయ్యపేట, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా వడ్డాదికి చెందినసయ్యపురెడ్డి సత్యనా రాయణ నియమితుల య్యా రు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గురువారం వడ్డాదిలో సత్యనారాయణ విలేఖరులతో మాట్లాడు తూ, పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు. సత్యనారాయణ సుదీర్ఘ కాలం కాంగ్రెస్‌లో సేవలందిస్తున్నారు.

ఈదురుగాలులతో కూడిన వర్షంతో అస్తవ్యస్తం

- విరిగిపడిన చెట్టు కొమ్మలు
- పలు గ్రామాలకు నిలిచిన విద్యుత్ సరఫరా

రావికమతం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రవాయి ప్రాంతంలో గురువారం సాయంత్రం ఈదురుగాలులు వీచాయి. దీంతో గుడ్డిప, గర్నికం, కొమిర తదితర గ్రామాలలో విద్యుత్ లైన్లపై చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. గుడ్డిప గ్రామంలో ఈదురుగాలులతో కూడిన వర్షానికి మెయిన్ రోడ్డులో కమ్యూనిటీ హాలు వద్దనున్న కొబ్బరి చెట్టు విద్యుత్ స్తంభంపై పడింది. ఫలితంగా రావికమతం- తట్టబంద వచ్చి వెళ్ళే మార్గంలో వాహనాలు చాలాసేపు రాకపోకలు నిలిచిపోయాయి. కొమిరలో వ్యవసాయ మోటారులకు విద్యుత్ సరఫరా చేసే లైన్‌పై చెట్టు కొమ్మలు విరిగి పడ్డంతో పెద్ద మంటలు వ్యాపించాయి. గర్నికంలో విద్యుత్ తీగలపై చెట్టు కొమ్మలు విరిగి పడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గుడ్డిపలో ఆ గ్రామ సర్పంచ్ గుమ్మాళ్ళ గణేశ్వరావు ఆధ్వర్యంలో గ్రామస్థులు కొబ్బరి చెట్టును తొలగించి ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చేశారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

చోడవరం: మండలంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. గురువారం మధ్యాహ్నం వరకూ ఎండ తీవ్రంగా ఉన్నా, సాయంత్రం 3 గంటల సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయి ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో


వడ్డాది జంక్షన్‌లో నిలిచిన వర్షపునీరు


రావికమతం: గుడ్డిపలో కొబ్బరి చెట్టు పడి ధ్వంసమైన విద్యుత్ స్తంభం

కూడిన వర్షం కురిసింది. జనాలకు ఎండలనుంచి ఉపశమనం లభించింది.

కె.కోటపాడు: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా చల్లబడి సుమారు అర గంటసేపు వర్షం కురిసింది. ఈ వర్షం పంటలకు మేలు చేకూరుతుందని రైతులు చెబుతున్నారు.

దేవరాపల్లి: మండల వ్యాప్తంగా గురువారం మోస్తరు వర్షం కురవడంతో జనాలు ఉపశమనం పొందారు. ఈ వర్షం పశు గ్రాసం, కూరగాయల పంటలు, నువ్వుల, సరుగుడు తదితర పంటలతోపాటు వేసవి దుక్కులకు ఉపయోగ పడుతుందని రైతులు తెలిపారు.

చీడికాడలో నిలిచిన విద్యుత్ సరఫరా

చీడికాడ: మండల కేంద్రంతోపాటు పలు గ్రామా ల్లో మధ్యాహ్నం భారీగా వర్షం కురిసింది. దీంతో సాయంత్రం 4 నుంచి రాత్రి 9గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ వర్షం రైతులకు ఎంతో ఉపయోగకరమని వారు తెలిపారు.

రోడ్లు జలమయం

బుచ్చెయ్యపేట: మండలంలో వడ్డాది, బుచ్చె య్యపేట, రాజాం, సీతయ్యపేట, కొమళ్లపూడి, విజయరామరాజుపేటల్లో వర్షం 20 నిమిషాలపాటు భారీగా కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయమై వాహనదార్లు ఇబ్బందులకు గురయ్యారు.

ఘనంగా మరిడిమాంబ పండగ


అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

రేలుగుంట, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొవ్వూరులో గురువారం మరిడిమాంబ అమ్మవారి పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కొవ్వూరుతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దేవరాపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి):మండలంలోని బి.కింతాడ సబ్‌స్టేషన్.. అల మండ ఫీడర్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2గం టల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఏఈఈ కర్రి శంకరరావు తెలిపారు. ప్రతి శుక్రవారం మెంటైనెన్స్ పనుల్లో భాగంగా ఎం.అలమండ, కొత్తపెంట, ములకలాపల్లి, ఏకొత్తపలి, ముషిడిపల్లి, ఎన్‌జీ నగరం గ్రామాల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వివరించారు.

కె.కోటపాడులో...

కె.కోటపాడు : మండల కేంద్రం కె.కోటపాడులో శుక్రవారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ ఎం. చంద్రశేఖర్ కోరారు. కె.కోటపాడు ఫీడర్ నిర్వహణ పనుల నిమిత్తం నిలిపివేస్తున్నట్లు చంద్రశేఖర్ కోరారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

కె.కోటపాడు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రభుత్వం కల్పిస్తున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్. నాగమణి కోరారు. గురువారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. తమ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపులు తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమంలో ఉన్నట్టు తెలిపారు. సైన్స్ విద్యార్థులకు రూ. 2,048, ఆర్ట్స్ విద్యార్థులకు రూ. 1,418లు నామమాత్ర ఫీజులే వసూలతో ప్రవేశాలు కల్పిస్తున్నారు. కళాశాలలో చేరే విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్ పంపిణీతోపాటు మధ్యాహ్న భోజన పథకం కూడా అమలు చేస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్యా క్రమశిక్షణ కోసం ప్రభుత్వ కాలేజీలో చేరి విద్యార్థులు తమ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఆమె కోరారు.

50 శాతం రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలు

అమరావతి, ఏప్రిల్ 10(ఆంధ్రజ్యోతి): డీ కృషి యాప్ ద్వారా రైతులకు 50 శాతం రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలను సరఫరా చేయనున్నట్టు వ్యవసాయ శాఖ డైరెక్టర్ డిల్లీరావు తెలిపారు. పిల్లిపెసర 2 కిలోలు, జీలుగ, జనుము 4 కిలోల చొప్పున తొలిసారి 10 కిలోల ప్యాకింగ్‌లో పచ్చి రొట్ట విత్తనాల మిశ్రమం, ఐదెకరాలకు మించకుండా రాయితీపై సరఫరా చేస్తామన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష తేదీ మార్పు

రావికమతం, ఏప్రిల్ 10(ఆంధ్రజ్యోతి) : ఈ నెల 20న జరగాల్సిన మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష తేదీని ఈస్టర్ పర్వదినం సందర్భంగా ఏప్రిల్ 21వతేదీకి మార్చినట్టు మరుపాక మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సత్య సునీల్ తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏ మండలం పరిధిలో స్కూల్‌లో అక్కడే ఈ పరీక్ష ఉంటుందన్నారు. ఆ రోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారన్నారు. విద్యార్థులు హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు హాజరు కావాలని కోరారు.


ఆక్రమణల తొలగింపు


షెడ్డు తొలగిస్తున్న పంచాయతీ కార్యదర్శి

కె.కోటపాడు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : స్థానిక పంచాయతీ స్థలంలో అ క్రమంగా నిర్మిస్తున్న షెడ్డును తొలగించినట్టు గ్రామ కార్యదర్శి శ్రీను తెలిపారు. ఇక్కడి బజారు స్థలం ఎప్పటి నుంచో ఖాళీగా ఉంది. గతంలో ఆ స్థలంలో గతంలో కూరగాయలు, మాంసం, చేపలు తదితర దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయించేవారు.కాల క్రమేణా కూరగాయల దుకాణాలు మెయిన్‌రోడ్డు వద్దకు చేరాయి. అప్పటి నుంచి బజారు స్థలం ఖాళీగా మిగిలింది. గ్రామానికి చెందిన పట్నాల రామచంద్రరావు ఆ స్థలంలో వ్యాపారం నిమిత్తం షెడ్డు నిర్మాణం చేపట్టారు.విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి గురువారం సిబ్బందితో వెళ్లి తొలగించారు.

డ్రైనేజీ నిర్మాణంతో పంట పొలాలకు నష్టం

అధికారులకు రైతులు ఫిర్యాదు


డ్రైనేజీ కింద ఉన్న పొలం చూపుతున్న రైతు

చీడికాడ, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ అధికారులు, నాయకుల నిర్లక్ష్యం వల్ల పంట పొలాలు దెబ్బతినే పరిస్థితి నెలకొందని శిరిజాం శివారు ఎస్ఎస్.పురం గ్రామ రైతులు కిల్లి వెంకటరమణ, సత్యంతోపాటు మరో 15మంది రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎంపీడీవో హేమసుందర్రావు, తహసీల్దార్ కిశోర్ లింకన్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ, శిరజాం పంచాయతీలో తీర్మానం మేరకు స్థానిక ఎస్సీ కాలనీలో కొత్తగా డ్రైనేజీ నిర్మిస్తున్నారన్నారు. దీని వల్ల కాలనీకి ఆనుకొని ఉన్న మురుగునీరంతా పొలాల్లోకి వచ్చే వీలుందన్నారు. కూర గాయల పంటలు నాశనమవుతాయన్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణిని పంచాయతీ తీర్మానం మేరకు నిర్మాణం చేస్తున్నామన్నారు.

సమస్యలపై మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల ఉద్యమం



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నయ్యపడాల్

చింతపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు సమస్యలు పరిష్కారానికి ఉద్యమానికి సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు. గురువారం మధ్యాహ్నభోజన పథకం నిర్వాహకులతో ఆయన మాట్లాడారు. సకాలంలో వారికి వేతనాలు మంజూరు చేయాలని, పెరిగిన ధరలు ఆధారంగా బిల్లులు పెంచాలని, కనీస వేతనం చెల్లించాలనే డిమాండ్లపై మే రెండో వారంలో జిల్లా కేంద్రంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మధ్యాహ్నభోజన పథకం కార్మికులు హాజరై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొనిరావాలన్నారు. ఈకార్యక్రమంలో కార్మికుల జిల్లా అధ్యక్షులు పసుపులేటి లక్ష్మి, మండల శాఖ అధ్యక్షురాలు మినుముల జ్యోతి, నాయకులు శాంతి, చెల్లమ్మ, సత్యవతి, కుమారి, భద్రమ్మ పాల్గొన్నారు.

ఇటుకల పండగ సందడి



అనంతగిరిలో థింసా వేస్తున్న గిరిజన మహిళలు

అనంతగిరి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గిరిజనుల ఇటుకల పండగ ఘనంగా నిర్వహిస్తున్నారు.గిరిజన ఆచార, సంప్రదాయాల ప్రకారం ఈ వేడుక కొద్దిరోజులుగా నిర్వహిస్తున్నారు. పురుషులు అడవుల్లోకి వేటకు వెళ్తే.. గిరిజన మహిళలు గ్రామాల్లో పాజోర్ వసూల్ చేస్తున్నారు.థింసా నృత్యాలనువేస్తూ ఒకరిపై ఒకరు నీళ్లు, రంగులు జలుకుంటూ ఆనందంగా పండగ జరుపుతున్నారు.పెద్దూరుకు చెందిన గిరిజన మహిళలు గురువారం మండల కేంద్రానికివచ్చిఈ వేడుకలో పాల్గొన్నారు.

రోడ్డు పనులకు సహకరించాలి

అనంతగిరి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పినకోట పంచాయతీ చింతపాక నుంచి పెదబూరగ, చిందులపాడు, తట్టబూడి మీదుగా సమిధ వరకు 16.56 కిలో మీటర్ల తారురోడ్డు పనులకు రూ.16.67కోట్లు మంజూరైన విషయం విధితమే. ఈ రోడ్డు పనులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గతమూడు నెలల క్రితం శంకుస్థాపన చేశారు. ఎట్టకేలకు రోడ్డు పనులకు అటవీశాఖ అనుమతులు లభించడంతో రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయి. దేవరాపల్లి మండలం సమిధ గ్రామ గిరిజనుల నుంచి రోడ్డు పనులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పినకోట సర్పంచ్ గణేశ్, నాయకుడు రామన్నదొరతో కలిసి గురువారం గ్రామాన్ని సందర్శించి అవగాహన కల్పించారు. రోడ్డు పనులకు ఆటంక పరచవద్దని గిరిజనులను కోరారు.

మోదకొండమ్మ ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

పెదబయలు, ఏప్రిల్ (ఆంధ్రజ్యోతి): గిరిజన ప్రజల ఆరాధ్య దైవం మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలను మే నెల 17,18,19,20 తేదీల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఉత్సవ కమిటీ తెలిపింది. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, సీతగుంట ఎంపీటీసీ సభ్యుడు కిమంకరి బొంజుబాబు అధ్వర్యంలో ఆలయం వద్ద గురువారం విరాళాల సేకరణ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ అమ్మవారి పండగను ఈ ఏడాది అంగరంగా వైభవంగా నిర్వహిచనున్నట్టు చెప్పారు. ఈ మేరకు విరాళాలు సేకరణకు గ్రామస్థులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చక్రధర్, శశిధర్, జీవన్ కుమార్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వం కార్డులు పంపిణీ

సీలేరు, ఏప్రిల్ 10, (ఆంధ్రజ్యోతి) : జీకేవీధి మండలం సీలేరులో గురువారం తెలుగు దేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్డులను పాడేరు నియోజకవర్గం కో ఆర్డినేటర్ చిటికెల రాము పంపిణీ చేశారు. ఆ పార్టీ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు ఇటీవల సభ్యత్వాలు నమోదు చేసుకున్న సభ్యులందరికీ ఈ కార్డులను అధిష్టానం నుంచి జారీ చేసినట్టు రాము తెలిపారు. ఇంకా ఎవరైనా సభ్యులు పార్టీ సభ్యత్వం నమోదుచేయించుకోవాలనుకుంటే తనను సంప్రదించాలని కోరారు. గ్రామాల్లో పార్టీ బలోపేతానికి సభ్యత్వం నమోదు చేసుకున్న వారంతా కృషి చేయాలన్నారు.

మంప పోలీస్ స్టేషన్‌కు సొంత భవనం

- నెరవేరనున్న మూడు దశాబ్దాల కల
- రూ. 2 కోట్లతో నూతన భవనం
- ప్రారంభోత్సవానికి తుదిమెరుగులు



ఆధునిక వసతులతో నిర్మించిన మంప పోలీస్ స్టేషన్

కొయ్యూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మూడు దశాబ్దాల అనంతరం మంప పోలీస్ స్టేషన్‌కు సొంత భవనం సమకూరింది. రూ. 2 కోట్లతో ఈ భవన నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. 30 ఏళ్ల కిందట ఇక్కడ పోలీస్ స్టేషన్ ఏర్పాటైంది. అప్పటినుంచిగ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో, అనంతరం మావోయిస్టు కార్యకలాపాలను దృష్టిలో ఉంచుకుని శింగవరం ఐటీడీఏ క్వార్టర్స్‌లో మరికొంత కాలం కొనసాగింది. పదేళ్ల కిందట కొయ్యూరు పోలీస్ స్టేషన్‌కు భవన సౌకర్యం కల్పించటంతో ఈ రెండు స్టేషన్లు ఈ భవనంలోనే కొనసాగిస్తున్నారు. 2015లో మంప పో లీస్ స్టేషన్ తిరిగి మంపలోనే ఏర్పాటు చేసేందుకు గానూ స్థల పరిశీలన జరిగింది. అప్పట్లో శాంతి భద్రతలు, స్టేషన్ రక్షణ తదితర సాంకేతిక పరమైన అంశాలకనుగుణంగాఉన్నతాధికారులు మంపలో స్టేషన్ నిర్మాణాలకు వెనుకడుగువేశారు. అనంతరం కొయ్యూరు పోలీస్ స్టేషన్‌ను ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలోనే మంపనకు సేషన్ భవనం నిర్మించాలని ప్రతిపాదన అప్పటి జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ ప్రతిపాదన చేశారు. అదీ జరగలేదు. అనంతరం జిల్లాల విభజనలో ఉమ్మడి విశాఖ జిల్లానుంచి అల్లూరి జిల్లాలో మంప స్టేషన్ చేరటంతో తిరిగిస్టేషన్‌కు భవన సౌకర్యం కల్పనపై ప్రతిపాదనలు ముందుకు వచ్చాయి. అప్పట్లో ఎస్పీ సతీశ్‌మార్ పోలీస్ హౌసింగ్ స్కీం నుంచి రూ. 2 కోట్ల మేర నిధులు కేటాయించారు. దీంతో నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. అయితే, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం వెంటాడింది. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ స్టేషన్ భవన నిర్మాణాలు వేగం పుంజుకున్నాయి. ప్రస్తుతం తుది మెరుగులు దిద్దుతున్నారు. త్వరలో పోలీస్ ఉన్నతాధికారులు ద్వారా ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నారు.

డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ విజయభారతి

చింతపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. విజయ భారతి గురువారం ప్రారంభించారు. స్థానిక యువత చింతపల్లి దియూనిట్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. పాడేరు డివిజన్ నుంచి 58 క్రీడాబృందాలు పాల్గొంటున్నాయి. విజేతలకు జ్ఞాపిక, నగదు బహుమతులను అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో ముత్యాలమ్మ జాతర ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దురియా హేమంత్ కుమార్, నిర్వాహకులు డి. చిన్నబాబు, మండి భూషణం, గోవింద్, లోకేశ్, అధ్యాపకులు లీలాపావని, పీడీ శివరామ్, ఆప్టోమెట్రిస్టు జగన్, గ్రంథాలయం అధికారి జగ్గత్‌రాయ్ పాల్గొన్నారు.

నేడు మండల సర్వ సభ్య సమావేశం

చింతపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో ఈనెల 11న మండల సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో యూఎస్‌వీ శ్రీనివాసరావు తెలిపారు. ఎంపీపీ కోరాబు అనుషదేవి అధ్యక్షతన జరిగే సమావేశానికి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు హాజరుకావాలన్నారు.

సికిల్‌సెల్ ఎనీమియా నివారణకు కృషి చేయాలి

- వైద్య, ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న



ఉప్ప ఆరోగ్య కేంద్రంలో అధికారులతో మాట్లాడుతున్న ప్రసన్న

హుకుంపేట ఏప్రిల్ 10 ఆంధ్రజ్యోతి ; సికిల్‌సెల్ ఎనీమియా నివారణకు వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని వైద్య, ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న సూచించారు. గురువారం మండలంలో ఉప్ప ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ రికార్డులు తనిఖీ చేశారు. మందుల స్టాక్, రోగుల బెడ్లు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పిల్లలు, బాలింతలు, గర్భిణులకు రక్తశాతం గుర్తించాలన్నారు. రక్తలేమి ఉన్న వారికి మందులందించాలన్నారు. ఆహారంలో ఆకుకూరలు, గుడ్లు, పాలు, పండ్లు తీసుకునేలా వారికి అవగాహన కల్పించాలని కోరారు. సికెల్ ఎనీమియా ఉంటే వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య పరీక్ష చేయాలన్నారు. నిర్ధారణ అయితే, నెలకు రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించాలన్నారు. గర్భిణులు ఆస్పత్రుల్లో ప్రసవించేలా ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్య క్రమంలో వైద్యాధికారి రేఖ, సోనియా, బాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక ప్రయోజనాలు

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి):ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని స్థానిక ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయశాఖ ఉద్యోగులు, గ్రామాఖ్య సంఘాల సభ్యులతో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతం సేంద్రీయ వ్యవసాయానికి అత్యంత అనుకూలమని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో భూములు రసాయనిక ఎరువులు, పురుగు మందుల వల్ల కలుషితం కాలేదన్నారు. ఈ స్థితిలో గిరిజనులు సేంద్రీయ పద్ధతిలో సాగు చేయాలన్నారు. సేంద్రీయ పంటలకు మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉందన్నారు. అధిక ధర లభిస్తుందన్నారు. పెట్టుబడుల ఖర్చు తగ్గుతుందన్నారు. నేలలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. సేంద్రీయ ఆహార ఉత్పత్తులతో ఆరోగ్యానికి క్షేమకరమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టి. రామకృష్ణ, ఎంపీడీవో వై. ఉ మామహేశ్వరరావు, ఈవోఆర్‌డీ పాపారావు, ఏవో మధుసూదనరావు, ఏపీవో రామ్‌ప్రసాద్, సర్పంచ్ సుభద్ర పాల్గొన్నారు.



జి. మాడుగుల: మాట్లాడుతున్న ఎంపీపీ బోయిన కుమారి



కొయ్యూరు: చీడిపాలెంలో విత్తనాల ప్రదర్శన

ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై సమావేశం

కొయ్యూరు: మండలంలోని చీడిపాలెం రైతు సేవా కేంద్రంలో గురువారం ప్రకృతి వ్యవసాయంపై సమావేశం జరిగింది. ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రైతు సాధికార సంస్థ, వ్యవసాయశాఖ, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పలు అంశాలు వివరించారు. ప్రధానంగా పీఎండీఎస్, ఏటీఎం, ఏగ్రేడ్ పంటలు వేసి నిరంతరం ఆదాయం పొందడంతోపాటూ భూమి సారవంతం చేయాలని, 365 రోజులు పంటలతో భూములు కప్పబడి ఉండాలని వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో మహిళా సంఘం సభ్యుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.భూమిలేని వారు కనీసం పెరటి తోటలు వేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

శిశువుల సంరక్షణ ప్రధానం



ర్యాలీ చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు

చింతపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): శిశువుల సంరక్షణలో తొలి వెయ్యి రోజులు అత్యంత ముఖ్యమని స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జీవీ రమణ అన్నారు. గురువారం భీమసింగి సెక్టార్ మామిడిపల్లిలో పోషణ పక్వాడ కార్యక్రమం జరిగింది. గర్భిణులకు సీమంతాలు చేశారు. అనంతరం సీడీపీవో మాట్లాడుతూ తల్లి గర్భం దాలిచిన నాటి నుంచి శిశువుకి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. శిశు జన్మించిన వెంటనే ముర్రుపాలు పట్టించడంతోపాటూ క్రమంగా టీకాలు వేయించాలన్నారు. తల్లి పోషకాహారం తీసుకుంటూ శిశువుకి పాలు పెట్టాలన్నారు. పిల్లల ఎదుగుదలపై తల్లిదండ్రులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పర్యవేక్షణ ఉండాలన్నారు. అనారోగ్యానికి లోనైతే ఆస్పత్రికి తీసుకొని వెళ్లి చికిత్స అందించాలన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో ఎం. రామలక్ష్మి, సూపర్‌వైజర్లు గౌహర్ ఉన్నీష, విజయకుమారి, సర్పంచ్ సోమరత్నం పాల్గొన్నారు.

మరుగుదొడ్ల పైప్‌లైన్ లీక్.. దుర్గంధంతో అవస్థలు



మరుగుదొడ్డి పైపులైన్ పలిగి బయటకు వస్తున్న వ్యర్థాలు

అనంతగిరి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక గిరిజన సంక్షేమశాఖ బాలికల- 2 పాఠశాల మరుగుదొడ్ల నుంచి వస్తున్న దుర్వాసనతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నట్టు సమీపంలోని పీహెచ్‌సీ కాలనీలోని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. సుమారు 500 మంది వరకు విద్యార్థినులు ఉంటున్న ఈ పాఠశాలకు చెందిన మరుగుదొడ్ల పైపులైన్ పూర్తిగా పగిలిపో యింది. వ్యర్థాలు బయటకువస్తున్నాయి. దీంతో ఈ దుర్గంధంతో పాఠశాల కిందవైపుగా ఉన్న కాలనీ వాసులకు వ్యాధులుప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు.. దీనిపై పలుమార్లు హెచ్ఎం ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండాపోయిందని స్థానికుడు అప్పన్న వాపోయాడు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి పరిస్థితి చక్కదిద్దాలని పలువురు కోరుతున్నారు.

బీసీ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు



కొయ్యూరులో ధ్రువ పత్రాలు పరిశీలిస్తున్న ఎంపీడీవో, బ్యాంకు అధికారులు

కొయ్యూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): బీసీ కార్పొరేషన్ రుణాలకు లబ్ధిదారుల ఎంపికకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో ప్రసాద్, కొయ్యూరు గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్‌అనిల్‌కుమార్‌తో పాటు ఈవోపీఆర్‌డీ నాయుడు, రాజేంద్రపాలెం పంచాయతీ కార్యదర్శి కమల తదితరులు లబ్ధిదారుల ధ్రువపత్రాలను పరిశీలించారు. మండలంలోని 33 పంచాయతీల నుంచి 228 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే, రుణాల మంజూరుకు గానూ మార్గదర్శకాలు మారాయని, ఆ మేరకు కమిటీ మళ్లీ పరిశీలించిన మీదుట ఎంపిక చేసిన అర్హుల జాబితా వెల్లడిస్తామని ఎంపీడీవో తెలిపారు.

అనంతగిరి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని బీసీ లోన్ దరఖాస్తుదారులకు.. గురువారం ఎంపీడీవో ఏవీవీ.కుమార్, బ్యాంక్ సిబ్బంది ఇంటర్వ్యూలు నిర్వహించారు.. కాశీపట్నం ఎస్‌బీఐ బ్యాంక్, అనంతగిరి యూనియన్ బ్యాంక్ పరిధిలోని 20 మంది బీసీ లోన్‌లకోసం దరఖాస్తు చేసుకోగా.. 17 మంది మాత్రమే ఇంటర్వ్యూలోని లోన్‌కు సంబంధించిన దరఖాస్తు, ధ్రువీకరణ పత్రాలతో హాజరయ్యాయరని, ఎంపీడీవో ఏవీవీ.కుమార్ తెలిపారు.. లబ్ధిదారులు పత్రాలను పరిశీలించి, ఉన్నతాధికారులు పంపించడం జరిగిందని చెప్పారు. రెండు బ్యాంక్‌లనుంచి ఫిల్డ్ అధికారులు చంద్రకిశోర్, అనిల్ పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో.. రుణాలకు దూరం

- ముంచంగిపుట్టులో ఇద్దరే దరఖాస్తుదారులు

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల బీసీ కార్పొరేషన్ రుణాలకు అభ్యర్థులు దూరమయ్యారు. దీంతో రాయితీ రుణాల కోసం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువత ఆశలు కాస్తా నీరుగారాయి. వివరాలవి.. బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలుమంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలన్న విషయాన్ని ఎంపీడీవో చొరవ తీసుకుని గ్రామాల్లో ప్రచారం చేయించాలి. అయితే, ఎంపీడీవో ద్వారా ప్రజలకు ఎటువంటి సమాచారం అందించలేదు. ఫలితంగా మండల పరిధిలో సుమారు 4వేలకు పైగా బీసీ కులాలున్నా, వారికి ఈ రుణాల కోసం సమాచారం తెలియకపోవడంతో దరఖాస్తులు చేసుకోలేదు. కేవలం ఇద్దరు మాత్రమే దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. వేలాది సంఖ్యలో బీసీలు ఉంటే.... ఇద్దరు మాత్రమే దరఖాస్తులు అందడం పలు విమర్శలకు తావిస్తోంది. ఈ రుణాల దరఖాస్తు గడువు ఈ నెల 8వ తేదీతో ముగిసింది. మండల పరిషత్ అధికారుల నిర్లక్ష్యంతో తాము రుణాలకు దూరమయామని పలువురు బీసీ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థితిలో బీసీ కార్పొరేషన్ అధికారులు స్పందించి రుణాలకు దరఖాస్తులను మళ్లీ వీలుకల్పించాలని కోరుతున్నారు. దీనిపై స్థానిక ఇన్‌చార్జి ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి వద్ద ప్రస్తావించగా, ఆన్‌లైన్ ద్వారా రెండు దరఖాస్తులు వచ్చాయని, అందులో ఒకరు రుణం వద్దని నిరాకరించినట్టు చెప్పారు. మిగిలిన ఒక దరఖాస్తు గ్రామీణ బ్యాంకుకు పంపించామన్నారు.

హైవేలోని గ్రామాల వద్ద జంక్షన్ల ఏర్పాటుకు ప్రత్యేక సర్వే

- సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్



భూ రికార్డులు పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్

హుకుంపేట ఏప్రిల్ 10 ఆంధ్రజ్యోతి; జాతీయ రహదారి పరిధిలోని గ్రామాల్లో జంక్షన్ల ఏర్పాటుకు సర్వే నిర్వహించాలని సబ్‌కలెక్టర్ శౌర్యమన్ పటేల్ తెలిపారు గురువారం మండలంలోని రంగశీల, రళ్లగడ్డ, బర్మన్‌గుడ సమీప కేంద్రాల్లో ఈ మేరకు స్థలాలను పరిశీలించారు. స్థానిక రైతులతో నిర్వహించారు. భూమి రికార్డులు పరిశీలించారు.అభ్యంతరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జంక్షన్లకు అవసరమైన భూమికి నష్ట పరిహారం అందిస్తామన్నారు. తర్వాతే జంక్షన్లకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరికీ ఇబ్బందిలేకుండా చూస్తామని రైతుల భరోసా కల్పించారు. రెవ్యూ శాఖ అధికారులు భూ సర్వేలు చేసి ఎంత మంది రైతులకు నష్టం కలుగుతుందని పూర్తి వివరాలు తమకు నివేదిక అందించాలని స్థానిక తహసీల్దార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతమ్మ, పెసా కమిటీ అధ్యక్షులు అప్పల కొండ తదితరులు పాల్గొన్నారు.

సీలేరు ఘనంగా శ్రీరాముని పట్టాభిషేకం



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

సీలేరు, ఏప్రిల్ 10 , (ఆంధ్రజ్యోతి): జీకేవీధి మండలం సీలేరు రామాలయంలో గురువారం శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శ్రీరాముని పట్టాభిషేక కార్యక్రమాన్ని వేదపండితుడు రామారాచి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, పట్టాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయల ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం మహిళలు సీతమ్మ అమ్మవారి సారె ఊరేగిం పు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఈఈ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఆలయానికి నమూనా వెండి ధ్వజ స్తంభం బహూకరణ



సంగోడి శివాలయానికి వెండి ధ్వజస్తంభం ఇస్తున్న భక్తులు

పాడేరురూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మినుములూరు పంచాయతీ సంగోడి గ్రామంలోని పార్వతీ సమేత సిద్ధి సంగమేశ్వరస్వామి ఆలయానికి పాడేరు ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట రత్నం, వైదేహి దంపతులు తయారు చేయించిన వెండి నమూనా ధ్వజ స్తంభాన్ని ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలం నాయుడు రమాదేవి దంపతుల చేతులమీదుగా ఆలయ నిర్వాహకులు విజయ అక్క, శారద అక్కలకు అందజేశారు. ఈ సందర్భంగా సింహాచలం నాయుడు మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ శనివారం సంగోడిలోని ఆలయంలో ఈ ధ్వజ స్తంభం ప్రతిషించనున్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయ ఉపాధ్యక్షుడు కుర్తాడ రామారావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ



మధ్యాహ్న భోజనాలను పరిశీలిస్తున్న ఎంఈవో కృష్ణమూర్తి

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారుమూల రంగబయలు పంచాయతీ పరిధి మట్టిగూడ, చంపాపుట్టు, వలజంగి తదితర పాఠశాలలను ఎంఈవో కృష్ణమూర్తి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థుల వార్షిక పరీక్షల నిర్వాహణ, విద్యార్థుల సామర్థ్యం, టీచర్స్ లెసన్ ప్లాన్, డైరీ, సిలబస్ పూర్తి , వర్కు బుక్స్ టీచర్స్ కరెక్షన్, బడి బయల పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. టీచింగ్ అండ్ న్యూమరసీ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఆయన వెంట సీఆర్‌పీ భాస్కరరావు తదితరులు ఉన్నారు.


రంగబయలు వద్ద వంతెన పనులు పూర్తి చేయాలి

ముంచంగిపుట్టు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారుమూల రంగబయలు పంచాయతీ సమీపంలో నిర్మిస్తున్న నూతన వంతెన పనులను పూర్తి చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు కిల్లో బలరాం అన్నారు. గురువారం ఆ వంతెన పనులను ఆయన పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో వంతెన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అలాగే పనులను ఇప్పటికప్పుడు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.

యువత వ్యసనాలకు బానిసలు కావద్దు: ఎస్ఐ

అనంతగిరి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని స్థానిక ఎస్ఐ డీ.శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని ఎగువశోభ పంచాయతీ కమలపురం జామిగుడ గ్రామ యువతకు గురువారం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిట్టం మురళి ఆధ్వర్యంలోని క్రికెట్ బ్యాట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉంటూ.. ఉద్యోగ సాధనపై దృష్టిసారించాలన్నారు. గంజాయి రవాణా, సాగు వంటివి చట్టరీత్యానేరమని సూచించారు. ఈ కార్యక్రమంలోని రవి, లక్ష్మణ్, గురుమూర్తి, చిన్నయ్య, లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

భీంపోల్‌లో బందెలదొడ్డిని తొలగించాలి



భీంపోల్ బందెలదొడ్డిలో పశువులు

అనంతగిరి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భీంపోల్ పంచాయతీ కేంద్రంలోని ఏర్పాటుచేసిన బందెలదొడ్డిని తొలగించాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. ఈ బందెలదొడ్డిని తొలగించాలని గతంలో జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చినా ఫలితంలేకపోయిందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ బందెలదొడ్డిలో మూగ జీవాలను బం ధించి దాణా, నీళ్లు పెట్టడం లేదని ఆరోపించారు. బంధించిన పశువులను అమ్మేస్తామని దీని నిర్వాహకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని, దేవరాజు, వెంకటరావు, తదితరులు కోరారు.

'చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి'



సదస్సులో మాట్లాడుతున్న ఏఎస్ఐ మణికుమారి

తుమ్మపాల, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని రూరల్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మణికుమారి సూచించారు. దిబ్బపాలెం హైస్కూల్‌లో విద్యార్థులకు గురువారం ఏర్పాటైన అవగాహన సదస్సులో మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. ఈవ్‌టీజింగ్, పోక్సో చట్టం, బాల్య వివాహాల చట్టం గురించి వివరించారు. శక్తి టీం ఆవశ్యకతను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొత్తూరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : కశింకోట 33/11కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగా కొత్తూరు సెక్షన్ కార్యాలయం పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఏపీఈపీడీసీఎల్ కశింకోట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా అనకాపల్లి మండలం కొత్తూరు, మూలపేట, సత్యనారాయణపురం, సంపతిపురం, వేటజంగాలపాలెం, కూండ్రం, కుంచంగి, రొంగలివానిపాలెం, పిసినికాడ గ్రామాలకు సరఫరా ఉండదని వినియోగదారులంతా సహకరించాలని ఆయన కోరారు.

టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని 81వ వార్డు పరిధి రామునాయుడు కాలనీలో టీడీపీ సభ్యత్వం పొందిన వారి ఇళ్లకు గురువారం గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర వెళ్లి సభ్యత్వ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు కార్యకర్తలకు ప్రవేశపెట్టిన బీమా పథకం గురించి వివరించారు. కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లా చంటి, జామి రాజు, బండారు రమణ, వారాలమ్మ, వసంత, మంగవేణి తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

అనకాపల్లి రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : డీఎస్సీకి హాజరు కానున్న జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థుల నుంచి ఉచిత శిక్షణకు దరఖాస్తులు కోరుతున్నట్టు వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారిణి కె.రాజేశ్వరి గురువారం తెలిపారు. పైన పేర్కొన్న కులాలకు చెందిన వారికి మెగా డీఎస్సీ పరీక్ష కోసం ఆన్‌లైన్ కోచింగ్ ఉచితంగా అందించనున్నామని వివరించారు. టెట్ అర్హత సాధించిన ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. పూర్తి వివరాలకు 98858 45743 నంబరులో సంప్రదించాల్సిందిగా ఆమె కోరారు.

పరవాడ వారపు సంత వేలం పాట ఖరారు



వారపు సంత వేలం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు

పరవాడ, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం పరవాడలో ప్రతి మంగళవారం నిర్వహించే వారపు సంతలో ఆశీల వసూలుకు సంబంధించిన వేలం పాటను ఇక్కడి పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీ కార్యదర్శి మురళీధర్ పట్నాయక్ ఆధ్వర్యంలో పాట జరపగా, మొత్తం 27 మంది హాజరయ్యారు. కొత్త వెన్నెలపాలెం గ్రామానికి చెందిన జాగవరపు మంగరాజు రూ.2.95 లక్షలకు పాట దక్కించుకున్నారు. అలాగే కబేళా వేలం పాటను పరవాడకు చెందిన షేక్ సలీమ్ రూ. 20,500లకు పాడుకున్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వారపు సంత ద్వారా పంచాయతీకి రూ.19వేలు అదనంగా ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిరపురపు అప్పలనాయుడు, ఎంపీటీసీ పైలా శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ బండారు రామారావు, పైలా రామచంద్రరావు, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

పోషక విలువలు కలిగిన ఆహారంపై అవగాహన

కశింకోట, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : పోషక విలువలు కలిగిన ఆహారంపై మండలంలోని ఏనుగుతుని గ్రామంలో గురువారం అవగాహన సదస్సు ఏర్పాటైంది. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వంశీప్రియ మాట్లాడుతూ చిరు ధాన్యాలు, ఆకు కూరలు ఏ విధంగా వండుకొని తినాలో వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు వి.ధనలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు కె.జగదీశ్వరి, కరుణకుమారి, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు అప్పలనాయుడు, ఉపాధ్యాయులు భారతిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అధిక లోడుతో వెళుతున్న క్వారీ లారీకి జరిమానా

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని జాతీయ రహదారికి సమీపంలో అధిక రాయి లోడుతో వెళ్తున్న క్వారీ లారీకి రూ.40వేలు జరిమానాను రవాణా శాఖ అధికారులు విధించినట్టు ట్రాఫిక్ సీఐ ఎం.వెంకటనారాయణ తెలిపారు. అనకాపల్లి నుంచి పూడిమడక రోడ్డులో గల బైపాస్ జంక్షన్ వద్ద వెళ్తున్న లారీని గురువారం ఆపి తనిఖీ చేయగా, అధిక రాయి లోడుతో వెళ్తున్నట్లు గుర్తించామన్నారు. దీనిపై రవాణా శాఖ అధికారులకు సమాచారం పంపగా వారు వచ్చిన పైవిధంగా జరిమానా విధించినట్టు సీఐ చెప్పారు.

'గుల్లేపల్లిలో రైతుల సమక్షంలో సర్వే పూర్తి'



గ్రామ సభలో రైతులకు నోటీసులు అందజేస్తున్న తహసీల్దార్

సబ్బవరం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గుల్లేపల్లి చేపట్టిన భూముల రీ సర్వే ఇటీవల ముగియడంతో గురువారం తహసీల్దార్ బి.చిన్నికృష్ణ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు 9(2) నోటీసులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో జనవరి 18న పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన రీ సర్వే ఈనెల ఐదే తేదీతో ముగిసిందన్నారు. ఆరు బ్లాకులుగా విభజించి రైతుల సమక్షంలో గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ/జిరాయితీ భూముల సరిహద్దులు నిర్ధారించి గ్రౌండ్ సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. రైతుల భూముల విస్తీర్ణాలకు సంబంధించిన నోటీసులు 9(2)ను అందజేసేందుకు ఈ గ్రామ సభ నిర్వహించినట్టు చెప్పారు. నోటీసులు అందుకున్న రైతులు 21 రోజుల్లోగా అభ్యంతరాలు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ గణపతిరావు, మండల సర్వేయర్ ఎల్.అప్పారావు, సర్పంచ్ బండారు మంగ, గ్రామ పెద్దలు బండారు శ్రీనివాసరావు, గజ్జి నర్సింగరావు, వీఆర్వో ఎస్.ముత్యాలనాయుడు, సచివాలయ సర్వేయర్ వి.మౌనీష పాల్గొన్నారు.

50 శాతం రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలు

అమరావతి, ఏప్రిల్ 10(ఆంధ్రజ్యోతి): డీ కృషి యాప్ ద్వారా రైతులకు 50 శాతం రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలను సరఫరా చేయనున్నట్టు వ్యవసాయ శాఖ డైరెక్టర్ డిల్లీరావు తెలిపారు. పిల్లిపెసర 2 కిలోలు, జీలుగ, జనుము 4 కిలోల చొప్పున తొలిసారి 10 కిలోల ప్యాకింగ్‌లో పచ్చి రొట్ట విత్తనాల మిశ్రమం, ఐదెకరాలకు మించకుండా రాయితీపై సరఫరా చేస్తామన్నారు.



జలమయమైన అనకాపల్లి మండలం గవరపాలెం రహదారి



కశింకోట పీహెచ్‌సీకి వెళ్లే దారిలో నిలిచిపోయిన వర్షపునీరు

వర్షం.. జనం హర్షం

▸▸ లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీరు ▸▸ ఇబ్బందులు ఎదుర్కొన్న వాహన చోదకులు

▸▸ నాలుగు మండలాల్లో ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : వాతావరణంలో మార్పుల కారణంగా అనకాపల్లి, కశింకోట, పరవాడ, సబ్బవరం మండలాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ మండినప్పటికీ సాయంత్రం మూడున్నర గంటల నుంచి ఒక్కసారిగా మారిపోయింది. ఆకాశం మేఘావృతమై, ఉరుములు, మెరుపులతో పాటు గాలులు వీచాయి. అనంతరం వర్షం ప్రారంభమైంది. దీంతో అంతటా ఒక్కసారిగా చల్లబడింది. అనకాపల్లిలో కురిసిన కుండపోత వర్షానికి రహదారులన్నీ జలమయమయ్యాయి. వివిధ పనులపై బయటకు వచ్చినవారు తడిసిముద్దయ్యారు. కాలువలు వర్షపు నీటితో నిండిపోవడంతో మురుగు రోడ్లపైకి చేరింది. ఆర్టీసీ కాంప్లెక్స్‌లో వర్షపునీరు పలుచోట్ల నిలిచిపోవడంతో ప్రయాణికులు అవస్థలకు గురయ్యారు. విజయరామరాజుపేట అండర్ బ్రిడ్జి వద్ద నీరు నిలిచిపోవడంతో అనకాపల్లి- చోడవరం మధ్య రాకపోకలు సాగించే వాహన చోదకుల ఇబ్బందులు మరింతగా మారాయి. అనకాపల్లిలో 15.0 ఎంఎంగా వర్షపాతం నమోదైనట్టు వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు తెలిపారు.

కశింకోట మండలంలో...

కశింకోట : ఉదయం నుంచి ఎండ మండిపోవడంతో మండల ప్రజలు ఉష్ణతాపానికి అల్లాడిపోయారు. సాయంత్రం మూడున్నర నాలుగు గంటల ప్రాంతంలో ఆకాశం మేఘావృతమై చల్లని గాలులతో వర్షం ప్రారంభమైంది. సుమారు గంట పాటు పడిన వర్షానికి ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. గత పది రోజుల నుంచి పగటి ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతుండడంతో జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజా వాతావరణంతో ఉపశమనం పొందారు. ఇదిలావుంటే, జాతీయ రహదారిపై పలు చోట్ల నీరు నిలిచిపోయింది. చాలా వరకు కాలువలు లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. వాహనచోదకులు వర్షపునీటిలోనే రాకపోకలు సాగించారు. కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రహదారిలో గల కాలువల నుంచి వచ్చిన నీరు, వర్షపు నీరు నిలిచిపోయింది. అలాగే నర్సింగబిల్లి వద్ద కూడా రోడ్డు పక్కనే చెత్త వేయడంతో వర్షపు నీరు నిలిచిపోయింది.



పరవాడలో భారీగా కురుస్తున్న వర్షం

పరవాడ మండలంలో..

పరవాడ, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గురువారం సాయంత్రం వర్షం కురిసింది. సుమారు 45 నిమిషాలకు పైగా పడడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. గత కొద్ది రోజులుగా ఎండలతో అల్లాడిపోతున్న జనం వర్షంతో కాస్త ఉపశమనం పొందారు. పలుచోట్ల కాలువల్లో నీరు రోడ్లపై చేరింది. ఫార్మాసిటీ, వాడచీపురుపల్లి, ఎన్టీపీసీ తదితర ప్రాంతాల్లో మరింత జోరుగా వాన పడింది. ఈ వర్షం కూరగాయల పంటలకు ఊపిరి పోసినట్లైందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సబ్బవరం మండలంలో..

సబ్బవరం : మండలంలో గురువారం సాయంత్రం వర్షం కురిసింది. ఉదయం నుంచి ఎండ తీవ్రత కొనసాగింది. దీంతో జనం అల్లాడిపోయారు. మధ్యాహ్నం మూడున్నర గంటల నుంచి వాతావరణంలో మార్పులు ప్రారంభమయ్యాయి. ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులతో పాటు గాలులు వీచాయి. అనంతరం పడిన వర్షానికి ఒక్కసారిగా అంతటా చల్లబడింది.

పల్లెల్లో ఘనంగా అమ్మవార్ల పండుగలు



గోపాలపురంలో దుర్గాదేవిని దర్శించుకుంటున్న బండారు, సురేంద్ర



పరవాడ : బొద్దపువానిపాలెంలో అమ్మవారిని దర్శించుకుంటున్న నేతలు

అనకాపల్లి రూరల్, ఏప్రిల్ 10 (ఆంధ్ర జ్యోతి) : మండలంలోని గోపాలపురంలో దుర్గాదేవి పండుగను గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారికి పసుపు, కుంకుమ తదితరాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పరవాడ : ఈ.బోనంగి పంచాయతీ బొద్దపువానిపాలెంలో దుర్గమాంబ పండుగ గురువారం వైభవంగా జరిగింది. వేకువజామున అమ్మవారికి విశేష అలంకరణలు, పూజల అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, సర్పంచ్ బొద్దపు శ్రీనివాసకాసులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మాజీ సర్పంచ్‌లు బొద్దపు నూకరత్నం, అట్టా సన్యాసిఅప్పారావు, స్థానిక నాయకులు మేడిశెట్టి బాలాజీనాయుడు, మేడిశెట్టి వెంకటరావు, మేడిశెట్టి అప్పారావు తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం అమ్మవారి ఘటాలను గ్రామ వీధుల్లో ఊరేగించిన అనంతరం ఆలయం వద్ద అనుపోత్సవం నిర్వహించారు. అలాగే, గొర్లివానిపాలెంలో బంగారుమాంబ పండుగను ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

సబ్బవరం : మండల కేంద్రం సబ్బవరం శివారు కొత్తరోడ్డు వద్ద కొలువుదీరిన ముత్యమాంబ వేడుకల్లో భాగంగా గురువారం అనుపోత్సవాన్ని చినగొల్లలపాలెం ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పూజలు నిర్వహించారు. కోలాటం, తప్పెటగుళ్లు, నేల డ్యాన్స్, బాణసంచా కాల్పుల నడుమ ఊరేగింపును అత్యంత ఘనంగా జరిపారు. రాత్రికి ఏర్పాటైన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రేమాల చంద్రశేఖర్, పల్ల తాతారావు, కోన సోమేశ్వరరావు, బైలపూడి దేముడుబాబు, కిల్లి సత్యనారాయణ, బలిరెడ్డి అప్పారావు, ఇందలి రమణ, కర్రి కనకరాజు, బంతికోళ్ల పద్మ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.



ఆర్టీసీ డిపో ఎదుట నిరసన తెలియజేస్తున్న కార్మికులు

సమస్యలపై ఆర్టీసీ కార్మికుల ఆందోళన

అనకాపల్లి టౌన్ : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ డిపో ఎదుట ఎన్ఎంయూఏ ఆధ్వర్యంలో కార్మికులు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ అక్రమ సస్పెన్షన్‌లను రద్దు చేయాలని, నాలుగేళ్లగా నిలిచిపోయిన పదోన్నతులు వెంటనే ఇవ్వాలని, గ్యారేజీ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని, మహిళా ఉద్యోగులకు జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగుల అనారోగ్య సెలవులకు పూర్తి జీతం ఇవ్వాలని, ఈహెచ్ఎస్ స్థానంలో పాత విద్యావిధానాన్ని పునరుద్ధరించాలని, డిప్యూటేషన్‌లను యథావిధిగా కొనసాగించాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షునికి సత్కారం



డాక్టర్ నాయుడును సత్కరిస్తున్న వాకర్స్

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన డాక్టర్ డీడీ నాయుడును ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో గురువారం వాకర్స్ సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ వీహెచ్‌పీ ధర్మరక్షణకు, ఆలయాల పరిరక్షణకు విశేషంగా కృషిచేస్తున్నట్టు చెప్పారు. ఈకార్యక్రమంలో కాండ్రేగుల సత్యనారాయణ, శిలపరశెట్టి భాస్కరరావు, కాండ్రేగుల జగ్గారావు, ఎంవీ లోవరాజు, బొడ్డేడ భాస్కరరావు, శ్రీను, కాండ్రేగుల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నూకాంబికకు భక్తులు ప్రత్యేక పూజలు



అమ్మవారికి ఫైజర్ సంస్థ ప్రతినిధి సూరిబాబు దంపతులు పూజలు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరాంధ్రుల ఆరాధ్య దేవత అనకాపల్లి నూకాంబిక అమ్మవారిని గురువారం ఫైజర్ ఇండియా రెగ్యులేటరీ హెడ్ కె.సూరిబాబు దంపతులు దర్శించుకున్నారు. తొలుత వీరికి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగశ్రీను స్వాగతం పలికి బాలాలయంలోని అమ్మవారికి పూజలు చేయించారు. అర్చకుల ఆశీర్వాదం అనంతరం సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంపలి రాంబాబు, ధర్మకర్తలు పాల్గొన్నారు. ఇదిలావుంటే, ఈ వేడుకల్లో భాగంగా ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న ఆధ్యాత్మిక, సంస్కృతిక కార్యక్రమాలు అలరిస్తున్నాయి. తొలుత ఈ ప్రదర్శనలను ఎక్సైజ్ సీఐ లక్ష్మణ్‌నాయుడు, బంగారం వర్తక సంఘం రాష్ట్ర ప్రతినిధి కొణతాల రాజేంద్ర, చేబ్రోలు దుర్గాప్రసాద్ జ్యోతిప్రజ్వల చేసి ప్రారంభించారు. అనంతరం కూర్మన్నపాలేనికి చెందిన బృందం ఆలపించిన భక్తి గీతాలు, కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

క్వారీ కార్మికుల వేతన ఒప్పంద చర్చలు జరపాలి

▸▸ యాజమాన్యాలు హాజరు కావాలి

▸▸ ఈ దిశగా ఉన్నతాధికారులు కృషి చేయాలి

▸▸ క్వారీ, కార్మిక సంఘం జిల్లా నాయకుడు మోహన్‌రావు

తుమ్మపాల, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : సమస్యల పరిష్కారానికి క్వారీ కార్మికులు దర్శినగర్‌లో చేపట్టిన ఆందోళన గురువారం పదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన క్వారీ, కార్మిక సంఘం జిల్లా నాయకుడు కోన మోహన్‌రావు మాట్లాడుతూ క్వారీ కార్మికుల వేతన ఒప్పంద చర్చలకు యాజమాన్యాలు రావాలన్నారు. పదవ వేతన ఒప్పంద గడువు ముగిసి ఏళ్లు గడుస్తున్నా స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. నిత్యం క్వారీల్లో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహిస్తున్న కార్మికుల పరిస్థితి రోజు రోజుకి దిగజారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పది రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నా యాజమాన్యాలు, అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే క్వారీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.భాస్కర్, సేనాపతి అప్పలనాయుడు, చింతల రమేష్, సీహెచ్.చిన్నారావు, లింగ, నూకరాజు, తాతబాబు తదితరులు పాల్గొన్నారు.



దర్శినగర్‌లోని దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న కార్మిక నాయకులు

'క్వారీ యాజమాన్యాల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి'

తుమ్మపాల : క్వారీ యాజమాన్యాల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార సంఘం జిల్లా చైర్మన్ గంటా శ్రీరామ్ డిమాండ్ చేశారు. ఊడేరు గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నంబరు 211లో గల క్వారీ వద్ద విద్యుత్ షాక్‌తో రెండు మేకలు మృత్యువాత పడడంతో గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు అనకాపల్లి మండలంలోని క్వారీ, క్రషర్ల వద్ద కనీస భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపించారు. అధికారుల సైతం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ అంశంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కాళ్ళ తేలయ్యబాబు, జమ్మి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణానికి చెందిన వ్యక్తి అదృశ్యమైనట్టు ఫిర్యాదు అందిందని సీఐ టీవీ విజయ్‌కుమార్ గురువారం తెలిపారు. నీలకంఠరావు వీధికి చెందిన ఇంజరపు రమణ మద్యం సేవిస్తూ పనికి వెళ్లేవాడు కాదన్నారు. దీంతో భార్య అసహనం వ్యక్తం చేసి పనికి వెళ్లకపోతే పోలీసులకు ఫిర్యాదు చేస్తానని చెప్పడంతో ఈ నెల ఐదో తేదీన ఇంట్లోంచి రమణ బయటకు వెళ్లడన్నారు. అప్పటి నుంచి తిరిగి రాకపోవడంతో అతని భార్య గాయిత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

భవిత కేంద్రానికి ప్రింటర్ వితరణ

పరవాడ, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం పరవాడలోని మండల పరిషత్ కార్యాలయ జంక్షన్ వద్దనున్న భవిత కేంద్రానికి ప్రముఖ వ్యాపారవేత్త పి.వై.నాయుడు రూ.25వేల విలువైన ప్రింటర్, ఫిజియోథెరపీ మెటీరియల్‌ను సమకూర్చారు. వీటిని ఎంపీపీ పైలా వెంకటపద్మలక్ష్మి శ్రీనివాస్ దంపతుల చేతుల మీదుగా గురువారం ఆ కేంద్రం టీచర్లకు అందజేశారు. ఎంఈవో సాయి శైలజా, స్థానిక నాయకులు పైలా రామచంద్రరావు, రెడ్డి శ్రీనివాసరావు, పైలా హరీశ్, భవిత కేంద్రం టీచర్లు కుమారి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాంకీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సంస్థ ప్రతినిధులు

పరవాడ, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కమర్షియల్ హబ్ సమీపం బస్టాప్ వద్ద గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. విశాఖ ఫార్మాసిటీ ఎండీ పీపీ లాల్‌కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వేసవి పూర్తయ్యేంతవరకు ప్రతిరోజూ మజ్జిగ, నీరు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ డీజీఎం గిరిధరరావు భక్షి, ఏజీఎం రాఘవరెడ్డి, రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కె.శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'పెంచిన ఆస్తి పన్ను రద్దు చేయాలి'

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణాల్లో పెంచిన ఆస్తి (ఇంటి) పన్నును రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు గురువారం ఇక్కడ డిమాండ్ చేశారు. ఇప్పటికే పెరుగుతున్న ధరలతో సతమతమవుతున్న ప్రజలపై ఆస్తి పన్ను పెంచి భారం మోపడం తగదన్నారు. ఎన్నికల్లో కూటమి పార్టీలు ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్ను పెంచబోమని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు తలొగ్గి విలువ ఆధారిత పన్ను విధానాన్ని ప్రవేశపెట్టి, చట్టసవరణ చేసి జీవో నంబరు 198ని విడుదల చేసిందన్నారు. పెంచిన పన్నును తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

'కార్మిక ఉద్యమానికి రామునాయుడు ఊపిరి'



రామునాయుడు చిత్రపటం వద్ద నాయకుల నివాళి

అనకాపల్లి టౌన్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ నాయకుడు దొడ్డి రామునాయుడు వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె.లోకనాథం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక ఉద్యమానికి రామునాయుడు ఊపిరి పోశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, గంటా శ్రీరామ్, అల్లు రాజు, కె.ఈశ్వరరావు, కె.తేలయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

మామిడి సాగులో ఆధునికత

కాయలకు కవర్లతో నాణ్యమైన దిగుబడి

- మార్కెట్‌లో అధిక ధర లభించే అవకాశం
- కొద్దిపాటి ఖర్చుతో బహుళ ప్రయోజనాలు
- కవర్ల వ్యయంలో సగం రాయితీ ఇస్తున్న ఉద్యాన శాఖ

అనకాపల్లి అగ్రికల్చర్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి):

నాణ్యమైన మామిడి కాయల దిగుబడి పొందడానికి ఎరువులు, సస్యరక్షణ చర్యలతోపాటు కాయలకు కవర్లు తొడగడం కూడా ముఖ్యమని బుచ్చెయ్యపేట మండలం కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త సత్తిబాబు చెబుతున్నారు. పిందెలుగా వున్నప్పుడే కవర్లు తొడిగితే చీడపీడలు సోకవని, కాయలు అధిక పరిమాణం పెరుగుతాయని, మంచి రంగు కూడా వస్తుందని వెల్లడించారు. దీనివల్ల సాధారణ పద్ధతిలో పండించిన మామిడి కాయలతో పోలిస్తే కవర్లు తొడిగిన మామిడి పండ్లకు మార్కెట్‌లో అధిక ధర లభిస్తుందన్నారు.

ఉద్యాన శాఖ గణాంకాల ప్రకారం అనకాపల్లి జిల్లాలో 19 వేల ఎకరాల్లో మామిడి తోటలు వున్నాయి. అన్నీ అనుకూలిస్తే తోటల వయసు, మామిడి రకాలనుబట్టి ఎకరాకు మూడు నుంచి ఐదు టన్నుల వరకు దిగుబడి వస్తుంది. ఈ ఏడాది చెట్లకు పూత విరగపూయడంతో కాపు బాగుంటుందని రైతులు ఆశించారు. అయితే ఫిబ్రవరి, మార్చి నెలలో మొదటి పక్షం వరకు అధికంగా కురిసిన పొగమంచు, చీడపీడల కారణంగా చాలా వరకు పూత రాలిపోయింది. మార్చి మూడో వారం నుంచి పగటి ఉష్ణోగ్రతలు అధికంగా వుండడం, రాత్రిపూట వాతావరణం బాగా చల్లగా వుండడంతో మామిడి తోటలకు తెగుళ్లు ఆశించాయి. ఉద్యాన శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సలహాల మేరకు రైతులు క్రిమిసంహారక మందులను పిచికారీ చేశారు. పిందె దశలో వున్న తోటల్లో పిందెలు రాలకుండా ప్లానోఫిక్స్ మందును 4.5 లీటర్ల నీటికి ఒక మిల్లీ లీటరు చొప్పున కలిపి పిచికారీ చేయాలని శాస్త్రవేత్త సత్తిబాబు సూచిస్తున్నారు. కాయ పెరుగుదల కోసం మల్టీ-కె మందును లీటరు నీటికి ఐదు గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలన్నారు. ప్రస్తుతం తోటల్లో కాపు ఆశాజనకంగానే వుందని, అయితే ఈ దశలో నాణ్యమైన దిగుబడి కోసం కాయలకు కవర్లు తొడగాలని ఆయన సూచించారు.



మామిడి కాయలకు తొడిగిన కవర్



మామిడి కాయలకు కవర్లు తొడుతున్న రైతులు, పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన శాఖ అధికారి ప్రభాకరరావు



పైన ఉన్నది కవర్ తొడగని మామిడి కాయ. కింద ఉన్నది కవర్ తొడిగిన మామిడి కాయ

కవర్లు తొడిగితే ఎన్నో ప్రయోజనాలు

జామ, దానిమ్మ కామల తోటల్లో కాయలకు కవర్లు తొడిగి నాణ్యమైన దిగుబడి సాధిస్తున్నారు. మామిడి కాయలకు కూడా ఇదే తరహాలో కవర్లు తొడిగితే నాణ్యమైన మామిడి పంటను పొందవచ్చు. ఒక్కో కవరు రూపాయిన్నర నుంచి రెండు రూపాయల వరకు వుంటుంది. ఇందులో 50 శాతాన్ని ఉద్యాన శాఖ రాయితీగా ఇస్తున్నది. కవర్ల ఖర్చు, కాయలకు వాటిని తొడిగేందుకు అయ్యే కూలీల ఖర్చుతో పోలిస్తే మార్కెట్‌లో కాయలకు లభించే అదనపు ధర ఎక్కువగా వుంటుంది. పిందె దశ దాటిన తరువాత నిమ్మకాయ పరిమాణం కంటే కొంచెం పెరిగిన తరువాత కవర్లు తొడగాలి. కవర్లు తొడగడం వల్ల కాయలకు తెగుళ్ల సమస్య తగ్గుతుంది. మంగు ఏర్పడదు. సూర్యరశ్మి నేరుగా తగలదు కాబట్టి కాయ అన్ని వైపులా ఒకే రంగులో వుంటుంది. పురుగు మందులు పిచికారీ చేసినప్పుడు కాయలకు నేరుగా తగలదు. కాయలపై మట్టి, దుమ్ము, ధూళి పేరుకోదు. పక్షులు, ఉడతలు కాయలను కొరికేస్తాయన్న బెడద వుండదు. వడగండ్ల వాన కురిస్తే వాటి ప్రభావం తక్కువ వుంటుంది. కాయలు పక్వానికి వచ్చి చెట్ల నుంచి దించడానికి పది రోజుల ముందు కాయల నుంచి కవర్లు తొలగించాలి.

మంచు కురిసే వేళలో..

మండలంలో మంచు అందాలు కనువిందు చేస్తున్నాయి. గురువారం ఉదయం జీకేవీధి, అదరవీధి, అగ్రహారం ప్రాంతాల్లో మంచు దట్టంగా కురిసింది. సాధారణంగా వేసవిలో మంచు అందాలు అరుదుగా కనిపిస్తాయి. అయితే వారం రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో వాతావరణంలో మార్పు వచ్చింది. వాతావరణం చల్లబడడంతో ఉదయం వేళ మంచు కురుస్తున్నది. గురువారం ఉదయం ఎనిమిది గంటల వరకు గ్రామాల్లో మంచు దట్టంగా కమ్ముకుంది. - గూడెంకొత్తవీధి/ఆంధ్రజ్యోతి



అగ్రహారం మార్గంలో గురువారం ఉదయం దట్టంగా మంచు

భీమిలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్
కోరాడ నాగభూషణరావు ఆత్మహత్య

ఆనందపురం/ ఆరిలోవ, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): ఆనందపురం మండలం వేములవలస గ్రామానికి చెందిన టీడీపీ మాజీ నాయకుడు కోరాడ నాగభూషణరావు (63) గురువారం ఉదయం ఆరిలోవ హెల్త్ సిటీలోని పినాకిల్ ఆస్పత్రి భవనం నాలుగో అంతస్థు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఆయన గుండె సంబంధిత వ్యాధితో ఈ నెల ఎనిమిదో తేదీన ఆస్పత్రిలో చేరారు. హై బీపీ, షుగర్‌తో బాధపడుతున్నారు. మానసిక పరిస్థితి కూడా బాగుండలేదని, బుధవారం సంబంధిత వైద్యులు కూడా పరీక్షించారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. సమాచారం అందిన వెంటనే ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

రాజకీయ కుటుంబం

నాగభూషణానిది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. ఆయన తండ్రి అప్పలస్వామినాయుడు వేములవలస సర్పంచ్‌గా పనిచేశారు. నాగభూషణం వేములవలస పంచాయతీ సర్పంచ్‌గా, టీడీపీ మండల అధ్యక్షుడిగా, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారు. అలాగే ఆయన భార్య అరుణజ్యోతి సర్పంచ్‌గా గెలుపొందారు. కుమారుడు నవీన్ జ్ఞానేశ్వర్ ప్రస్తుతం వేములవలస ఉప సర్పంచ్‌గా ఉన్నారు. నాగభూషణం 30 ఏళ్ల పాటు ప్రజా సేవలో ఉన్నారు. సుమారు రెండేళ్ల క్రితం టీడీపీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. అప్పటినుంచి బయటకు రాకుండా ఇంటికే పరిమితమయ్యారు. ఆరోగ్యం బాగుండకపోవడంతో కుటుంబ సభ్యులు రెండు రోజుల కిందట ఆరిలోవలో గల ఆస్పత్రిలో చేర్పించారు. గురువారం ఆయన ఆత్మహత్య చేసుకున్నారని తెలిసి భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండలాల వాసులు దిగ్ర్భాంతికి గురయ్యారు. అశేష జనవాహిని మధ్య గురువారం సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు నాగభూషణరావు అంత్యక్రియలలో పాల్గొని నివాళులు అర్పించారు.



కోరాడ నాగభూషణరావు(ఫైల్)

మగ్గబెట్టిన మామిడి పండ్లనే విక్రయించాలి : జేసీ జాహ్నవి

అనకాపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): సంప్రదాయ, సురక్షిత విధానంలో మగ్గబెట్టిన మామిడిపండ్లను మాత్రమే విక్రయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జేసీ జాహ్నవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 12,500 మంది రైతులు 20 వేల ఎకరాల్లో మామిడిపంటను సాగు చేస్తున్నారని, సుమారు 50 వేల మెట్రిక్ టన్నుల పంటను ఉత్పత్తి చేస్తున్నారన్నారు. ఉద్యానవనశాఖ అధికారులు మామిడిపండ్లను మగ్గబెట్టే సురక్షిత విధానాల పై రైతులకు, వ్యాపారులకు తెలియజేయాలన్నారు. ప్రజలకు హాని కలిగించే కార్బైడ్ ఉపయోగించి పండ్లను మగ్గబెట్టే విధానాన్ని పూర్తిగా అరికట్టాలన్నారు. కార్బైడ్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించాలన్నారు. ఆహార భద్రతా సిబ్బంది అధికంగా శాంపిల్స్‌ను సేకరించాలని, కార్బైడ్ వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రవాణాశాఖ సిబ్బంది మామిడి పండ్ల రవాణా వాహనాలను తనిఖీ చేయాలని పేర్కొన్నారు.

భూములు కోల్పోయిన వారికి న్యాయం చేయాలి

- కలెక్టర్‌కు కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఈఏఎస్ శర్మ లేఖ



అనకాపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వరకు మునగపాక మండలం మీదుగా సుమారు 13.75 కిలోమీటర్ల రోడ్డు విస్తరణలో భాగంగా భూములు, ఇళ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం గతంలో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఈఏఎస్ శర్మ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్‌కు లేఖ రాశారు. ఈ లేఖను మీడియాకు విడుదల చేశారు. ప్రభుత్వం కొత్తగా నష్టపరిహారానికి బదులుగా రోడ్డు పనుల కోసం టీడీఆర్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్) సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ప్రతిపాదన చేయడం సరికాదని లేఖలో పేర్కొన్నారు. రోడ్డు విస్తరణలో నష్టపోతున్న వారికి పరిహారం కాకుండా టీడీఆర్ బాండ్లు ఇచ్చేందుకు ప్రతిపాదన చేయడాన్ని తప్పుబట్టారు. అనకాపల్లి నుంచి అచ్యుతాపురం రోడ్డు విస్తరణ కోసం అనకాపల్లి సౌత్, తిమ్మరాజుపేట, అగ్రహారం, చోడపల్లి, కొండకర్ల, నాగులాపల్లి, హరిపాలెం, మునగపాకలో మరో మూడు గ్రామాల్లో గతంలో ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టం ప్రకారం నోటిఫికేషన్ జారీ చేసిందని గుర్తు చేశారు. వీఎంఆర్‌డీఏ, రెవెన్యూ అధికారులు భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం కాకుండా టీడీఆర్ బాండ్లు ఇచ్చేందుకు సిద్ధమవుతుండడం చట్ట ఉల్లంఘన అవుతుందన్నారు. టీడీఆర్ ముసుగులో ప్రజలను మోసం చేసే ప్రయత్నాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని శర్మ ఆ లేఖలో కోరారు.

మరుగున పడినా పట్టించుకోరేం?

... 5వ పేజీ తరువాయి

సంత వద్ద కూడా మరుగు దొడ్లు నిర్మించారు. ఇక్కడ ప్రతి శుక్రవారం జిల్లాలోనే అతిపెద్ద సంత జరుగుతుంది. కనీసం సంత రోజున కూడా మరుగు దొడ్లు వినియోగించడానికి వీలు లేకుండా గేట్లకు తాళాలు వేశారు. నిత్యం మండలం నలుమూలల నుంచి వివిధ పనులపై మండల కాంప్లెక్స్‌కి ప్రజలు వస్తుంటారు. మరుగు దొడ్లు లేక వీరు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళల పరిస్థితి మరీ దారుణంగా ఉంటోంది. లక్షలాది రూపాయలతో నిర్మించిన మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వీటిని వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు.

అడుగంటిన చెరువులు

... 5వ పేజీ తరువాయి

జల్లులు పడినప్పటికీ చెరువుల్లోకి నీరు చేరే పరిస్థితి లేదు. పొలాలకు నీరు అందించే చెరువులతోపాటు ఎటువంటి ఆయకట్టు లేని చెరువులు సైతం ఎండిపోయాయి. వేసవి ప్రారంభంలోనే ఇటువంటి పరిస్థితి వుంటే.. రానున్న రెండు నెలల్లో పశువులకు నీటి కోసం ఇబ్బంది పడాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



చోడవరం మండలం నరసాపురంలో అడుగంటిన చిన్న ఊర చెరువు

క్రైం... crime news

యువకుడి హత్య కేసులో నిందితుడి అరెస్టు



మీడియాతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు. వెనుక ముఖానికి ముసుగు కప్పిన వ్యక్తి నిందితుడు చిత్రాడ మహేశ్

నర్సీపట్నం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక అయ్యన్న కాలనీలో మంగళవారం అర్ధరాత్రి తరువాత జరిగిన యువకుడి హత్య కేసులో నిందితుడిని పట్టణ పోలీసులు అరెస్టు చేసి నట్టు డీఎస్పీ శ్రీనివాసరావు వెల్లడించారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మంగళవారం రాత్రి అయ్యన్నకాలనీలో నూకాలమ్మ పండగ సందర్భంగా డ్యాన్స్ ప్రోగ్రామ్ వద్ద రుత్తల దుర్గా ప్రసాద్, అతని స్నేహితులు షణ్ముఖసాయి, భార్గవ్ మరికొందరు నృత్యం చేస్తుండగా అదే కాలనీకి చెందిన చిత్రాడ మహేశ్ వారితో గొడవ పడ్డాడని తెలిపారు. అక్కడ బందో బస్తులో వున్న పోలీసులు, పెద్దలు వారికి సర్ది చెప్పి అక్కడ నుంచి పంపించేశారని చెప్పారు. అయితే చిత్రాడ మహేశ్ రాత్రి ఒంటి గంట సమయంలో చాకు పట్టుకొని దుర్గాప్రసాద్ వుంటున్న అతని అన్నయ్య ఇంటికి వెళ్లి రెచ్చగొట్టే విధంగా దుర్భాషలు ఆడాడనని, అంతేకాక చాకుతో దుర్గాప్రసాద్ ఛాతి మీద మూడుసార్లు పొడిచాడని, అడ్డుకోబోయిన షణ్ముఖ సాయి పొట్ట, తొడ భాగంలో పొడిచి మహేశ్ పరారయ్యాడని డీఎస్పీ వివరించారు. దుర్గాప్రసాద్‌ను ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్టు డాక్టర్ నిర్ధారించారని, బుధవారం ఉదయం అతని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. నిందితుడు మహేశ్‌ను గురువారం అయ్యన్నకాలనీ కూడలి వద్ద అదుపులోకి తీసుకొని హత్యకు ఉపయోగించిన చాకుని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఇతనిపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో గతంలో ఒక కేసు నమోదై వుందని, ప్రస్తుత ఘటనతో అతనిపై రౌడీషీటు తెరుస్తున్నామని తెలిపారు. మహేశ్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలిస్తున్నట్టు డీఎస్పీ చెప్పారు. మీడియా సమావేశంలో ట్రైనీ డీఎస్పీ ఎంవీకే చైతన్య, సీఐ గోవిందరావు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఆత్మహత్య



యాండ్ర అర్జున (ఫైల్ ఫొటో)

సబ్బవరం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): కడుపునొప్పి తాళలేక పురుగుల మందు తాగిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. దీనికి సంబంధించి స్థానిక సీఐ పిన్నింటి రమణ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. పాత సబ్బవరానికి చెందిన యాండ్ర అర్జున పదేళ్లుగా సబ్బవరంలో కలాసీగా పని చేస్తున్నాడు. మద్యానికి బానిసైన అతను పలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్నాడు. ఈ నెల 7న తీవ్రమైన కడుపునొప్పి రావడంతో తట్టుకోలేక పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన అతని భార్య రాము స్థానికుల సహాయంతో కేజీహెచ్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. అతనికి భార్య, కుమారుడు వంశీ, కుమార్తె మేఘన ఉన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

రాయి కారీలో జారిపడి కార్మికుడి మృతి

చింతపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెంటపాడు నల్లరాయి క్వారీ వద్ద డ్రిల్లింగ్ చేస్తున్న కార్మికుడు ప్రమాదవశాత్తూ జారిపడి మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం.. బిహర్ రాష్ట్రం గోపాల్‌గని మెహియా గ్రామానికి చెందిన బచ్చన్ రాజ్‌బార్ (45) లంబసింగి- చింతపల్లి మధ్య జాతీయ రహదారి నిర్మాణంలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం సాయంత్రం రహదారికి కంకర సరఫరా చేసే పెంటపాడు నల్లరాయి క్వారీ వద్ద డ్రిలింగ్ చేస్తున్నాడు. ఈ క్రమంలో అదుపుతప్పి సుమారు 30 అడుగుల లోతులో కిందకుపడ్డాడు. తీవ్రంగా గాయపడడంతో చింతపల్లి ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా దారిలో మృతిచెందాడు. కుటుంబ సభ్యుల కోసం మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచారు. ఈ ఘటనపై చింతపల్లి పోలీసులు విచారణ చేపడుతున్నారు.

బెల్లం తయారీ పాక దగ్ధం

దేవరాపల్లి, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటరాజపురంలో గురువారం సాయంత్రం బెల్లం తయారీ పాకతోపాటు బెల్లం దిమ్మలు కాలిపోయాయి. గ్రామానికి చెందిన వనుం గంగమ్మ, రామునాయుడు, అబద్ధం, శ్రీను, పెనగంటి సింహాచలంనాయుడు, లెక్కల రమణ ఒకేచోట రెండు బెల్లం తయారీ క్రషర్లు నడుపుతున్నారు. చెరకు క్రషింగ్ చేయగా వచ్చే పిప్పిని పాకబయట ఎండబెట్టారు. గురువారం సాయంత్రం బెల్లం పాకం వండుతున్న సమయంలో ఈదురుగాలులు వీచాయి. దీంతో బెల్లం తయారీ పెనం కింద నుంచి మంటలు ఎగిసి, సమీపంలోని చెరకు పిప్పికి అంటున్నాయి. గాలులు వీస్తుండడంతో మంటలను అదుపు చేయలేకపోయారు. దీంతో పాక, బెల్లం పాకం, సుమారు 80 బెల్లం దిమ్మలు కాలిపోయాయి. రూ.లక్ష నష్టం వాటిల్లినట్టు బాధితులు తెలిపారు.

'వరుణ్ బజాజ్'లో రూ.6 కోట్లు స్వాహా

- నలుగురు మేనేజర్ స్థాయి ఉద్యోగుల అరెస్టు

గాజువాక, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): 'వరుణ్' గ్రూపునకు చెందిన 'బజాజ్' విభాగంలో సుమారు ఆరు కోట్ల రూపాయల మేర నిధులను స్వాహా చేశారనే అభియోగంపై నలుగురు మేనేజర్లను గురువారం గాజువాక పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి సీఐ పార్థసారథి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సంస్థలో ఎక్స్ఛేంజ్ వాహనాల లావాదేవీల్లో గాజువాక బ్రాంచ్ ఏరియా సేల్స్ మేనేజర్ బి.చంద్రశేఖర్, గాజువాక రూరల్ డీలర్‌షిప్ ఏరియా జనరల్ మేనేజర్ వడ్డాది అప్పారావు, చోడవరం ఏరియా సేల్స్ మేనేజర్ పి.నారాయణమూర్తి, మాకవరపాలెం బ్రాంచ్ మేనేజర్ కె.రాజాలు అవకతవకలకు పాల్పడినట్టు 'వరుణ్' గ్రూపునకు చెందిన చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గాజువాక పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. మేనేజర్‌గా తమకు ఉన్న అధికారాన్ని దుర్వినియోగం చేసి ఎక్స్ఛేంజ్ వాహనాల లావాదేవీల్లో చేతివాటం చూపించినట్టు తేలడంతో నలుగురినీ గురువారం అరెస్టు చేశామని సీఐ చెప్పారు. ఈ కేసుకు సంబంధించి కార్యాలయాల్లో కొన్ని రికార్డులను స్వాధీనం చేసుకున్నామన్నారు.

చింతపండుకు మరింత గిరాకీ

- కోనాం సంతలో 20 కిలోలు రూ.1,900కి కొనుగోలు

చీడికాడ, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోనాంలో గురువారం జరిగిన సంతలో చింతపండు కొనుగోలుకు వ్యాపారులు పోటీ పడ్డారు. చీడికాడ మండలంతోపాటు పాడేరు, అనంతగిరి, హుకుంపేట మండలాల్లోని పలు గ్రామాల గిరిజనులు చింతపండు తీసుకువచ్చారు. గత వారంతో పోలిస్తే తక్కువ చింతపండు రావడంతో గిరాకీ పెరిగింది. సుమారు 20 కిలోల బరువు గల కావిడి చింతపండు గత వారం రూ.1,800లు పలకగా, ఈ వారం 1,900లకు అమ్మకాలు జరిగాయి. గత ఏడు వారాల నుంచి ధరలు క్రమేపీ పెరుగుతుండడంతో గిరిజన రైతులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	105.00
లైవ్ ధర	125.00
విత్ స్కిన్	220.00
స్కిన్ లెస్	230.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	435
విజయనగరం	439
శ్రీకాకుళం	439